తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల..

# దర్పణం

సంపుటి - 95

సంచిక - 2

ఆగస్ట్/సెప్టెంబర్ - 2022

















ది బొంబాయి ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా,

## ధర్మకర్తల మండలి



| | | | | | |
|---|---|---|---|---|---|
| బోగా సహదేవ్<br>చైర్మెన్, బి.ఓ.టి | ద్వావరిశెట్టి గంగాధర్<br>కార్యదర్శి, బి.ఓ.టి | గాలి మురళీధర్<br>ధర్మకర్త | కస్తూరి హరిప్రసాద్<br>ధర్మకర్త | గట్టు నర్సయ్య<br>ధర్మకర్త | పోతు రాజారాం<br>ధర్మకర్త |

## కార్యనిర్వాహక వర్గం-2022-24



| | | | | | |
|---|---|---|---|---|---|
| సంకు సుధాకర్<br>అధ్యక్షులు | వేముల మనోహర్<br>ప్రధాన కార్యదర్శి | బింగి సత్యనారాయణ<br>కోశాధికారి | యెలిగేటి రాజ్‌కుమార్<br>ఉపాధ్యక్షులు, పరిపాలన | డా॥రాధా మోహన్<br>ఉపాధ్యక్షులు, సాంస్కృతిక | సంగెవేని రవీంద్ర<br>ఉపాధ్యక్షులు, సాహిత్య, క్రీడా |



| | | | | | |
|---|---|---|---|---|---|
| జక్కని శ్రీనివాస్<br>సంయుక్త కార్యదర్శి,పరిపాలన | తాళ్ళ లక్ష్మణ్<br>సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక | గుజ్జేటి కృపేందర్<br>సంయుక్త కార్యదర్శి, సాహిత్యక్రీడ | డా॥ద్యావరిశెట్టి అనుపమ<br>కార్యవర్గ సభ్యులు | వాసాల గంగాధర్<br>కార్యవర్గ సభ్యులు | అల్లె శ్రీనివాస్<br>కార్యవర్గ సభ్యులు |



| | | | | | |
|---|---|---|---|---|---|
| కొక్కుల రమేశ్<br>కార్యవర్గ సభ్యులు | జిందం భాస్కర్<br>కార్యవర్గ సభ్యులు | అల్లె శంకరయ్య<br>కార్యవర్గ సభ్యులు | చిల్వేరి గంగాదాస్<br>కార్యవర్గ సభ్యులు | సదుల రమేశ్<br>కార్యవర్గ సభ్యులు | వీరబత్తిని సత్యనారాయణ<br>కార్యవర్గ సభ్యులు |

## నూతన మహిళాశాఖ - 2022-24



| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| బెహరా లలిత<br>అధ్యక్షురాలు | టి.అపరాజిత<br>కార్యదర్శి | ఎమ్.మేఘమాల<br>సభ్యురాలు | పిల్లమారపు పద్మ<br>సభ్యురాలు | ఇ.విజయలక్ష్మి<br>సభ్యురాలు | గుండు శోభారాణి<br>సభ్యురాలు | చిల్వేరి విజయలక్ష్మి<br>సభ్యురాలు | నక్క సునంద<br>సభ్యురాలు | గుండేటి వెంకటలక్ష్మి<br>సభ్యురాలు | మిట్టపెల్లి మమత<br>సభ్యురాలు | దుడుక అనురాధ<br>కో-ఆప్ట్ సభ్యురాలు |

## ప్రాపర్టీ సబ్ కమిటీ



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| మాదిరెడ్డి కొండారెడ్డి<br>కన్వీనర్ | గాలి మురళీధర్<br>కార్యదర్శి | డా॥జి.హరికిషన్<br>సభ్యులు | సబ్బని రామ్‌దాస్<br>సభ్యులు | ఎ.ఎస్.ఆర్.కృష్ణప్రసాద్<br>సభ్యులు | నీలి నాగేశ్వర్<br>సభ్యులు | అల్లె చక్రపాణి<br>సభ్యులు |

Surgify™
HASSLE FREE

FREE DOCTOR CONSULTATION

VISIT US FOR SECOND OPINION FOR YOUR SURGERY

ALL MEDICAL TEST'S & MEDICINES TAKEN CARE BY SURGIFY

PICKUP & DROP FACILITY DURING THE SURGERY

CASH DEPOSIT AT HOSPITAL TAKEN CARE BY SURGIFY

SINGLE ROOM OCCUPANCY FOR THE PATIENT

DOCUMENTATION PROCESS TAKEN CARE BY SURGIFY REPRESENTATIVE

HYGIENIC FOOD MEALS FOR PATIENT & RELATIVE

FOLLOWUP DOCTOR FEES, TESTS & MEDICINES TAKEN CARE BY SURGIFY

100% INSURANCE CLAIM

NO COST EMI FACILITY

Surgify aims to give a hassle-free experience when it comes to surgeries.

Right from booking your appointment till the day of your discharge from the hospital, a Surgify personal is always there to assist you throughout your journey.

Piles
Spine
Hernia
Knee Replacement
Kidney Stone

And other Elective & Regular Surgeries...

Surgify is here to make surgeries simpler and affordable !!

WE ARE AT
Mumbai, Navi Mumbai, Pune, Bhiwandi & Hyderabad

GANGAPRASAD GUJJETI
9892848797 / 7039820610

www.surgify.in

Advt.


BeingKare
We Kare For You
FREE FACILITIES & BENEFITS
DOCTOR COSULTATION
PATHOLOGY
PICK UP
CARE BUDDY ASSISTANCE
SINGLE ROOM | TWIN SHARING
HASSLE FREE DOCUMENTATION
HYGIENE FOOD TO PATIENT & ATTENDANT
MEDICINES
DROP
FOLLOW UP OPD
FREE
Doctor Consultation
FOR APPOINTMENT CALL
75066 66266
75066 66466
SURGERIES | TREATMENTS
PROCTOLOGY
ENT
VASCULAR
AESTHETICS
ORTHOPEDICS
LAPAROSCOPY
UROLOGY
GYNAECOLOGY
OPTHALMOLOGY
ENDOCRINOLOGY
FERTILITY
CARDIOLOGY
MUMBAI | NAVI MUMBAI | THANE | BHIWANDI
www.BEINGKARE.com
Advt.

# దర్పణం

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతీ, కళల, క్రీడల వార్తా విశేషాల పత్రిక





ఆగస్ట్ / సెప్టెంబర్ - 2022



అధ్యక్షులు / సారథ్యం

**సంకు సుధాకర్**

ప్రధాన కార్యదర్శి

**వేముల మనోహర్**

సంపాదకులు

**సంగెవేని రవీంద్ర**

**కార్యవర్గం**

బింగి సత్యనారాయణ
కోశాధికారి

యెలిగేటి రాజ్‌కుమార్
ఉపాధ్యక్షులు, పరిపాలనా శాఖ

డా॥రాధా మోహన్
ఉపాధ్యక్షులు, సాంస్కృతిక శాఖ

జక్కని శ్రీనివాస్
సంయుక్త కార్యదర్శి, పరిపాలనా శాఖ

తాళ్ళ లక్ష్మణ్
సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక శాఖ

డా॥గుజ్జేటి కృపేందర్
సంయుక్త కార్యదర్శి, సాహిత్య, క్రీడా శాఖ



ఈ సంచికలో..

- కథలు, కవితలు
- వార్తలు, విశేషాలు
- మహాసభ కార్యక్రమ వివరాలు
- ఇంకా మీకు నచ్చే, మీరు మెచ్చే అంశాలెన్నో..


## అధ్యక్షుల సందేశం

అందరికీ నమస్కారం..!

“ఎప్పుడూ మొండికెత్తకు, మార్పునకు సిద్ధపడి ఉండు,
ఇతర్ల ఆనందానికి తగినట్లుగా నిన్ను నువ్వు మలచుకో
ఎల్లప్పుడు ఇతర్లకు అనుకూలంగానే ప్రతి స్పందించు
అందరినీ సేవించు.. అందరినీ ప్రేమించు..

ఇది ఆధునిక యోగి స్వామి శివానంద సరస్వతుల దార్శనిక వాక్కు..

ఈ దార్శనిక వాక్కుల్ని మన జీవితాలతో అనుసంధానించుకున్నట్లయితే వ్యతిరేక భావాలు, విభేదాలు, ఆరోప ప్రత్యారోపణలేవీ ఉండవు. ఈ దిశగా ఆలోచించి, సాధ్యమైనంత వరకు అమలు చేసేందుకు ప్రయత్నించడమే ఉత్తమ వ్యక్తిత్వాలకు నిదర్శనం.

ఆంధ్ర మహాసభ దశాబ్దాలుగా ఇదే పంథాలో ప్రయాణం చేస్తోంది. భాషా, సాహిత్య, కళలతో పాటు ఈ తెలుగేతర ప్రాంతంలో తెలుగు వారి ఐక్యత కోసం నిరంతరం పాటుపడుతోంది. పైననుదహరించిన వాక్కులకు మించిన వ్యక్తిత్వ వికాస పాఠాలేవీ ఉండవు. కావాల్సింది ఆ వాక్కుల్ని చిత్తశుద్ధితో పాటించడమే..!

మానవ వికాసానికి సాహిత్యం, కళలు ఎంతో దోహదపడతాయి. అలాంటి సాహిత్యాన్ని, కళల్ని ఈ మహానగరంలో వర్ధిల్ల చేసేందుకు ఆంధ్ర మహాసభ సంస్థాపకులు దీర్ఘకాలిక ప్రణాళికలకు రూపకల్పన చేసి వారసత్వ సంపదగా మనకు అందించారు. ఆ వారసత్వాన్ని గౌరవప్రదంగా కాపాడుకునే ప్రయత్నంలో మేం సర్వదా నిమగ్నమై ఉన్నామని తెలియచేస్తున్నాం.

ఆంధ్ర మహాసభ విద్యార్థులకు, వ్యాధిగ్రస్తులకు, అసహాయులకు అండగా నిలుస్తోంది. అంతేగాకుండా, నూతన ధర్మకర్తల మండలి చొరవతో ఆంధ్ర మహాసభలో గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న డెవలప్‌మెంట్ పనుల్ని పున:ప్రారంభించబోతున్నాం. రాబోయే రెండు సంవత్సరాల్లో ఆంధ్ర మహాసభ భవన రూపురేఖల్ని మార్చే దిశగా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

వీలైనంత మట్టుకు ‘దర్పణం’ పత్రికను క్రమం తప్పకుండా తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ఆసక్తి ఉన్నవారు తమ రచనల్ని పంపించండి. పరిశీలించి ప్రచురిస్తాం.ముంబైతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని గ్రంథాలయాలకు, విశ్వ విద్యాలయాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు దర్పణం చేరుతున్న నేపథ్యంలో మీ వ్యాపార ప్రకటనల కు భారీ ప్రచారం లభించే అవకాశం ఉంది.

సర్వదా మీ సహాయ, సహకారాల్ని కోరుతూ.. ప్రస్తుతానికి సెలవ్..!

- సంకు సుధాకర్
అధ్యక్షులు


ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

**The Bombay Andhra Mahasabha & Gymkhana**

10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400014, Tel.: 24144377 / 24144388, Fax : 24119832
E-mail: mahasabha@gmail.com Web: www.bamsg.org



# ది బాంబాయి ఆంధ్ర మహాసభ మహిళా శాఖ ఎన్నికలు 2022-24

- అధ్యక్షురాలిగా బెహరా లలిత
- కార్యదర్శిగా అపరాజిత
- ఏకగ్రీవంగా ఎన్నికలు



బెహరా లలిత



టి.అపరాజిత

**సభ్యులు**



ఎమ్.మేఘమాల



ఇ.విజయలక్ష్మి



పిల్లమారపు పద్మ



గుండు శోభారాణి



చిల్వేరి విజయలక్ష్మి

ఆంధ్ర మహాసభలో మహిళా శాఖ సర్వసభ్య సమావేశం ఆదివారం, 21 ఆగష్ట్ 2022 నాడు సమావేశం గదిలో నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశపు మినిట్స్‌ను చదివి వినిపించారు. గత సంవత్సరపు జమాఖర్చుల వివరాలు అందించారు.

సర్వసభ్య సమావేశంలో భాగంగా మహిళా శాఖ ఎన్నికలు కూడా నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకోసం ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్‌గారు అధికారికంగా ఎన్నికల అధికారి హోదాలో పాల్గొన్నారు. పరిశీలకులుగా సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శి జక్కని శ్రీనివాస్ పాల్గొన్నారు.

తొలుత ఎన్నికల అధికారి హోదాలో వేముల మనోహర్‌గారు మాట్లాడుతూ, 'మహిళా శాఖ ఎన్నికలు సజావుగా, సహృదయ వాతావరణంలో నిర్వహించేందుకు మహిళలందరూ సహకరించాలనీ...' కోరారు. పరిశీలకులుగా విచ్చేసిన సంగెవేని రవీంద్ర మాట్లాడుతూ, 'మహాసభ చరిత్రలో మహిళా శాఖకు ఎంతో ప్రాధాన్యత ఉందనీ, ఎందరెందరో ప్రముఖులు మహిళా శాఖ నిర్వహించే కార్యక్రమాలకు అతిథులుగా విచ్చేసారనీ, ఇన్ని దశాబ్దాల చరిత్రలో ఏనాడూ బ్యాలెట్‌తో ఎన్నికలు జరగలేదనీ, ఈసారి కూడా సమన్వయంతో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగితే బాగుంటుందనీ..' ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మరో పరిశీలకుడు జక్కని శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల సరళి గురించి, రాజ్యాంగంలో పొందుపరిచిన నియమాల గురించి వివరించారు.

ఒక అధ్యక్ష పదవి, ఒక కార్యదర్శి పదవి, మరో ఎనిమిది మంది కార్యవర్గ సభ్యుల కోసం మహిళా శాఖ ఎన్నికలు జరగాల్సి ఉండగా.. అధ్యక్ష పదవి కోసం, కార్యదర్శి పదవి కోసం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే రావడం వల్ల, బెహరా లలితగారు అధ్యక్షురాలిగా, టి.అపరాజితగారు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వేముల మనోహర్ ప్రకటించారు.

ఎనిమిది మంది కార్యవర్గ సభ్యుల కోసం ఎన్నికలు జరగాల్సి ఉండగా, తొమ్మిది మంది మహిళలు నామినేషన్ వేశారు. చర్చల అనంతరం, సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మహిళందరి తీర్మానం మేరకు చిల్వేరి విజయలక్ష్మిగారు, ఎమ్.మేఘమాలగారు, పిల్లమారపు పద్మగారు, గుండు శోభారాణిగారు,



నక్క సునంద







**మహిళా శాఖ**
**నూతన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు**



సోమల్ లతను సన్మానిస్తున్న సభ్యులు



నడిమెట్ల భారతిని సన్మానిస్తున్న సభ్యులు



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న చైర్మెన్ తదితరులు

**గుండేటి విజయలక్ష్మిగారు, ఇ.విజయలక్ష్మిగారు, మిట్టపెల్లి మమతగారు, నక్క సునందగారు** కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహిళలంతా కలిసి **దుడుక అనురాధగారిని కో-ఆప్ట్ సభ్యురాలిగా** ఎన్నుకున్నారు.

పదవీ విరమణ పొందుతున్న తాజా మాజీ అధ్యక్షురాలు సోమల్ లతగారు మాట్లాడుతూ, **'తన హయాంలో ప్రతి ఒక్కరూ ఎంతో సహకరించారనీ, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శితో పాటు కార్యవర్గ సభ్యులు కూడా ఎంతో సహకరించారనీ, అందరికీ ధన్యవాదములు తెలుపుతూ,** నూతన మహిళా కార్యవర్గానికి అభినందనలు అందించారు. నూతన అధ్యక్షురాలు **బెహరా లలిత గారు** మాట్లాడుతూ, **'గతంలో పలు కార్యవర్గాల్లో పని చేసిన అనుభవం ఉన్నందున కార్యక్రమాల నిర్వహణలో నాణ్యత పాటిస్తామనీ, ప్రతి ఒక్కరూ అందుకు సహకరిస్తారనీ ఆశిస్తున్నామనీ, నూతన కార్యవర్గ సభ్యులు సమన్వయంతో పని చేయాలనీ..'** విజ్ఞప్తి చేశారు.

తాజామాజీ ఉపాధ్యక్షురాలు **బోగ జ్యోతిలక్ష్మిగారు,** నూతన మహిళా కార్యదర్శి **టి.అపరాజితగారు** కూడా ప్రసంగించారు.

సమావేశం అనంతరం ధర్మకర్తల మండలి చైర్మెన్ **బోగా సహదేవ్‌గారు,** సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు **సంగెవేని రవీంద్రగారు,** ప్రధాన కార్యదర్శి **వేముల మనోహర్‌గారు,** పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శి **జక్కని శ్రీనివాస్‌గారు** నూతన మహిళా శాఖ కార్యవర్గ సభ్యులకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

❀❀❀

సాహితీ దర్పణం

# వందన జోహార్లు




డా॥తాటి నరహరి
93224 00551


భరతమాతకు రక్షణ ఇస్తూ
దేశాన్ని అణువణువున కాపాడుకుంటున్న
ఓ సైనికులారా..!
మీకు వందనాలు.. అభివందనాలు..!!

ప్రాణాలొడ్డి శత్రువుతో పోరాడి
అమరులైన వీరులారా..!
మీకు జోహార్లు.. వీర జోహార్లు..!

పట్టెడన్నాన్ని పళ్ళెంలో వడ్డిస్తూ
రాజ్యం చేసే భీభత్సానికి
ఊపిరికి ఉరేసుకుంటున్న
ఓ రైతన్నలారా..!
మీకు జోహార్లు..! జయ జయ జోహార్లు..!!

మగ్గం గుంతలో మగ్గిపోతూ సభ్యతకు పట్టం కట్టి
అన్యాయమైన ఆకలి చావులకు ఆహుతవుతున్న
ఓ నేతన్నలారా..!
మీకు వందనం .. అభివందనం..!!

ప్రగతి కోసం దివారాత్రులు పరిశోధిస్తూ.. సాధిస్తూ..
నూతనావిష్కరణలు చేస్తున్న శాస్త్రజ్ఞులారా..!
మీకు వందనాలు.. అభివందనాలు..!!

ఉద్యమాలకు ఊపిరిపోస్తూ
అక్రమాలపై ఉక్కు పిడికిలి బిగిస్తూ
చెక్కు చెదరని త్యాగదీక్షతో
నేలకొరుగుతున్న వీర యువకుల్లారా..!
మీకు జోహార్లు..! ఎర్రని జెండా సాక్షిగా..!!

వారైనా.. వీరైనా.. ఎవరైనా..
మీ త్యాగాలను గుర్తించని ప్రతి వారు
కళ్ళుండి చూడలేని గాంధారీలు
చూపులేని అపర ధృతరాష్ట్రులు..!!

(పంద్రాగస్టు నాడు రాసిన కవిత)



❀❀❀



# నూతన ప్రాపర్టీ సబ్ కమిటీ నియామకం

- నిపుణులతో కమిటి
- కన్వీనర్‌గా కొండారెడ్డి
- పనులు వేగవంతం



మాదిరెడ్డి కొండారెడ్డి



గాలి మురళీధర్




అల్లె చక్రపాణి



డా॥జి.హరికిషన్



ఎ.ఎస్.ఆర్.కృష్ణప్రసాద్



సబ్బని రామ్‌దాస్



నీలి నాగేశ్వర్

గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఆంధ్ర మహాసభ పునర్నిర్మాణ (డెవలప్‌మెంట్) పనులు అనివార్య కారణాల వల్ల పెండింగ్‌లో పడిపోయిన విషయం సభ్యులకు విదితమే..! అయితే జూన్ 2022, 12 న జరిగిన సాధారణ ఎన్నికల్లో నూతన కార్యవర్గం, అదే విధంగా నూతన ధర్మకర్తల మండలి అధికారం చేపట్టిన విషయం కూడా తెలిసిందే..

డెవలప్‌మెంట్ పనుల కోసం సబ్ కమిటీని ధర్మకర్తల మండలి నియమించే అంశం రాజ్యాంగంలో పొందుపరచబడిన నేపథ్యంలో, గతంలో లాగానే ఈ సారి కూడా 'ప్రాపర్టీ సబ్ కమిటీ' ని ధర్మకర్తల మండలి నియమించింది.

చైర్మన్ బోగా సహదేవ్ అధ్యక్షత జరిగిన సమావేశంలో.. డెవలప్‌మెంట్ పనుల విషయంలో విషయ పరిజ్ఞానం ఉన్నవారు, సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక ముద్ర కలిగిన ప్రముఖులు, మేధావులతో ఒక కమిటీ వేయాలనే సంకల్పాన్ని తీర్మానించారు.

డెవలప్‌మెంట్ పనుల్ని వేగవంతం చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ ప్రాపర్టీ సబ్ కమిటీ (పీఎస్‌సి) కి కన్వీనర్‌గా, తెలుగు కళా సమితి ప్రధాన కార్యదర్శి, ముంబై తెలుగు ప్రముఖులు, ప్రఖ్యాత భవన నిర్మాత మాదిరెడ్డి కొండారెడ్డిగారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా, ధర్మకర్తల మండలి సభ్యుడు, విద్యారంగ నిపుణులు గాలి మురళీధర్‌గారిని ప్రాపర్టి సబ్ కమిటీ కార్యదర్శిగా ఎంపిక చేశారు.

కార్యవర్గ సభ్యులుగా, బృహన్ముంబై మహానగర్ పాలికలో ఉన్నత ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న మహాసభ జీవిత సభ్యులు అల్లె చక్రపాణిగారు, మహారాష్ట్రలో ప్రముఖ న్యాయవాదిగా, గవర్నర్ కౌన్సిల్ సభ్యుడిగా ప్రసిద్ధి పొందిన సబ్బన్ రామ్‌దాస్‌గారు, ఆంధ్ర మహాసభలో అధ్యక్షుడిగా గతంలో విధులు నిర్వహించిన ప్రముఖులు, భగవద్గీతాచార్యులు డా॥జి.హరికిషన్‌గారు, మరో ఆంధ్ర మహాసభ సీనియర్ సభ్యులు ఎ.ఎస్.ఆర్.కృష్ణప్రసాద్‌గారు, గతంలో పీఎస్‌సికి కన్వీనర్‌గా, ధర్మకర్తల మండలి సభ్యుడిగా పని చేసిన నీల నాగేశ్వరరావుగారిని ప్రాపర్టీ సబ్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ప్రాపర్టి సబ్ కమిటీ తమ వంతు పాత్రను సమర్ధవంతంగా పోషించి, ఆంధ్ర మహాసభ డెవలప్‌మెంట్ పనుల్ని వేగవంతం చేస్తారనే ఆశాభావాన్ని చైర్మన్ బోగా సహదేవ్ వ్యక్తం చేశారు.. మనమూ అలాగే ఆశిద్దాం..!

# సంకు సుధాకర్‌గారికి సన్మానం



సుధాకర్‌గారిని సన్మానిస్తున్న గంగిరెడ్డి, రమాదేవి

ఆంధ్ర మహాసభ అధ్యక్షులు **సంకు సుధాకర్‌గారికి ఆదిత్య డిగ్రీ కాలేజీ, రాజమండ్రిలో** ఘన సన్మానం జరిగింది. ఆగస్ట్ మొదటి వారంలో అధ్యక్షులు **సంకు సుధాకర్‌గారి** రాజమండ్రి పర్యటనకు వెళ్ళినప్పుడు, మూడవ సారి ఆంధ్ర మహాసభకు అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆదిత్య డిగ్రీ కాలేజీ వారు ఆయనను ఆహ్వానించి, ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయనను ఎంతో ఆత్మీయంగా సన్మానించారు.

ఈ సన్మాన సభకు ఆదిత్య డిగ్రీ కాలేజీ **డైరెక్టర్ గంగిరెడ్డిగారు** అధ్యక్షత వహించారు. వందలాది విద్యార్థులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్న ఈ సమావేశంలో **సంకు సుధాకర్‌గారిని** పుష్పగుచ్ఛం, శాలువా, సన్మాన పత్రం సమర్పించి సత్కరించారు. ఈ సందర్భంగా **సంకు సుధాకర్** గారు మాట్లాడుతూ, 'ఉభయ తెలుగు రాష్ట్రాలలోని తెలుగు సంస్థలతో అనుబంధం ఏర్పాటు చేసుకొని, బొంబాయి ఆంధ్ర మహాసభ తెలుగు భాషా, సాహితీ, కళల వికాసానికి చేస్తున్న సేవల్ని విశ్వవ్యాప్తం చేయడమే కర్తవ్యంగా ముందుకు సాగుతున్నామనీ.. విద్యారంగంలో ఆదిత్య డిగ్రీ కాలేజీ చేస్తున్న సేవలకు మాదిరిగానే ఆంధ్ర మహాసభ మహారాష్ట్రలో తెలుగు భాష కోసం శ్రమిస్తోందనీ..' అన్నారు.

తెలుగు ఉపన్యాసకులు **బి.హెచ్.వి.రమాదేవి,** ఈ కార్యక్రమానికి అన్ని తానై వ్యవహరించారు. జాతీయ గీతాలాపనతో సభకు రమాదేవి వందన సమర్పణ గావించారు.

❀❀❀

## ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు..
## సంకు సుధాకర్‌గారి విరాళం





ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు సంకు సుధాకర్‌గారిది ఒక విశిష్టమైన వ్యక్తిత్వం. తన ఔదార్యాన్ని చూపుతూ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం రోజున సభా ముఖంగా ఒక ప్రకటన చేశారు.

'మహాసభ డెవలప్‌మెంట్ పనుల కోసం భారీ ఎత్తున నిధులు అవసరం ఉన్నాయి. నిధుల సమీకరణ కోసం త్వరలోనే కొన్ని ప్రయత్నాలు చేయనున్నాం. అయినప్పటికీ, ముందుగా, నా వంతుగా లక్ష రూపాయల విరాళాన్ని సభా ముఖంగా ప్రకటిస్తున్నాను..' అని అన్నారు.

అధ్యక్షులు సంకు సుధాకర్‌గారిని ఆదర్శంగా తీసుకుని, నగరంలోని వదాన్యులు, ప్రముఖులు, మహాసభ శ్రేయోభిలాషులు తమ వంతుగా విరాళాల్ని అందించాలనీ, మహాసభ తరఫున విన్నపం చేస్తున్నాం.

❀❀❀

## : మనవి :

**దర్పణంలో ప్రచురించేందుకు ఎవరైనా తమ రచనల్ని పంపించవచ్చు. పరిశీలించి, అర్హమైన వాటిని తప్పకుండా ప్రచురిస్తాం. స్థానిక కవులు, రచయితలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. (అన్ని ప్రాంతాల, అన్ని రాష్ట్రాల వారికి వర్తిస్తుంది..)**

**అంతేగాక, మీరేదైన రంగంలో ఏదైనా అవార్డు, రివార్డు సాధించినట్లయితే మీరు తప్పకుండా మీ ఫోటోతో సహా వివరాలు అందించండి.. ప్రచురిస్తాం.. (ఇది జీవిత సభ్యులకు మాత్రమే)**

**మీ ఇంట్లో ఏదైనా శుభకార్యం జరిగినా, అవాంఛిత సంఘటనలు జరిగినా మాకు ఫోటోతో సహా తెలుపండి.. ప్రచురిస్తాం. (జీవిత సభ్యులకు మాత్రమే..!)**



# మహాసభలో వాస్తు, మంగళకర హవనం



యజ్ఞం నిర్వహిస్తున్న బాధ్యులు




హాజరైన పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, శ్రేయోభిలాషులు

ఆంధ్ర మహాసభ భాషా, సాహిత్యం, కళలతో పాటు సాంప్రదాయాల్ని కూడా గౌరవించే సంస్థ. తెలుగు వారి ఆచార వ్యవహారాలను తు.చ. తప్పకుండా ఆచిరిస్తూ, తెలుగు వారి సంస్కృతిని విస్తరిపంచేస్తున్న కొన్ని ప్రధాన సంస్థల్లో **ఆంధ్ర మహాసభ** ఒకటి. అదే పరంపరలో..

తొమ్మిది దశాబ్దాల చరిత్ర కలిగిన మహాసభలో అభి వృద్ధి పనులు చేపడుతున్న సందర్భంగా **వాస్తు, మంగళకర హవ నం** నిర్వహించారు. కార్యాలయ **భవనంలో లిఫ్ట్ ఏర్పాటు చేయడం, గ్రౌండ్ ఫ్లోర్‌లోని డైనింగ్ హాల్‌ను, మొదటి అంతస్తులో గత ఏడెనిమిది సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న హాలు ను..** రెండింటిని సర్వాంగ సుందరంగా, ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలన్న ప్రణాళికలను అమలు చేయడానికి శ్రీకారం చుట్టారు.

ఈ **పనులన్నీ నిర్విఘ్నంగా నెరవేరాలనీ, ఆంధ్ర మహాసభ ప్రగతిపథంలో పరుగెత్తాలనీ ఆకాంక్షిస్తూ,** అందుకు దైవకృప కూడా తోడుకావాలనే సత్సంకల్పంతో **శుక్రవారం, 26 ఆగస్ట్, 2022** నాడు ఉదయం నుండి పూజా కార్యక్రమాలు నిర్వహించారు, **ధర్మకర్తల మండలి తరఫున నిర్వహిస్తున్న** ఈ కార్యక్రమంలో **చైర్మెన్ బోగా సహదేవ్** యజ్ఞకర్తగా వ్యవహరించారు.

**వాస్తు పూజా, నవగ్రహ పూజ, విఘ్నేశ్వర పూజలను ఎంతో భక్తి శ్రద్ధలతో, వేద పండితులు మోహన్ పంతులు బృందం మంత్రోచ్చా రణలు చేస్తుండగా ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.**

ఈ పూజా కార్యక్రమం తర్వాత లిఫ్ట్ ను ఏర్పాటు చేసే **కంట్రాక్టర్‌కు పది శాతం అడ్వాన్స్ చెక్‌ను కూడా అందించారు. ధర్మ కర్తల మండలి చైర్మెన్ బోగా సహదేవ్** మాట్లాడుతూ, **'ఎంతో కాలం గా సభ్యులంత ఎదిరిచూస్తున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందనీ, కొన్ని సాంకేతిక ప్రక్రియలు పూర్తి చేసుకున్న తర్వాత లిఫ్ట్ ఏర్పాటు పనులు ప్రారంభం అవుతా యనీ..'** అన్నారు.

ఈ కార్యక్రమంలో **ధర్మకర్తల మండలి కార్యదర్శి ద్యావరిశెట్టి గంగాధర్, గాలి మురళీధర్, కస్తూరి హరిప్రసాద్, మేనేజింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్, సాహిత్య,క్రీడా విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, సంయుక్త కార్యదర్శి డా॥గుజ్జేటి కృపేందర్, కార్యవర్గ సభ్యులు వాసాల గంగాధర్, అల్లె శ్రీనివాస్, కొక్కుల రమేశ్, జిందం భాస్కర్, చిల్వేరి గంగాదాస్, సదుల రమేశ్,** నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాపర్టీ సబ్ కమిటీ కన్వీనర్ **మాదిరెడ్డి కొండారెడ్డి, సభ్యులు ఎఎస్ఆర్ కృష్ణప్రసాద్, నీలి నాగేశ్వరరావుతో** పాటు భారీ సంఖ్యలో ముంబైలోని తెలుగు ప్రముఖులు, సంఘాల ప్రతినిధులు, జీవిత సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం అతిథులందరికీ చక్కటి భోజనాన్ని ఏర్పాటు చేశారు.

# ధర్మకర్తల క్రియాశీలత

**జూన్**లో ఎన్నికలు జరిగిన తర్వాత **సంకు సుధాకర్‌గారి నేతృత్వంలో** మేనేజింగ్ కమిటీతో పాటు **బోగా సహదేవ్ గారి నేతృత్వంలో ధర్మకర్తల మండలి** ఎలాంటి సమయాన్ని వృధా చేయకుండా క్రియాశీలకంగా **ఆంధ్ర మహాసభలో** ఒక వైపు కార్యక్రమాలు మరో వైపు అభివృద్ధి పనులను ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు.

రాబోయే రెండు సంవత్సరాలలో **ఆంధ్ర మహాసభలో** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల్ని పూర్తి చేయాలనే సంకల్పంతో **ధర్మకర్తల మండలి, కార్యవర్గం కలిసి** ముందుకు వెళుతున్నారు. బాధ్యతలు స్వీకరించిన ఈ మూడు నెలల కాలంలో **ధర్మకర్తలు, కార్యవర్గ సభ్యుల సహాయ, సహకారాలతో** చేపట్టిన పనుల జాబితాను ఇక్కడ పొందుపరుస్తున్నాం.

**1. బృహన్ముంబై మున్సిపల్ కార్పోరేషన్‌లో ఫైర్ అండ్ హెల్త్ లైసెన్స్‌ను రిన్యూవల్ చేయించారు.**

**2. మహాసభ ప్రాపర్టీని క్షుణ్ణంగా సర్వే చేసి, పైకప్పు నుండి కారుతున్న లీకేజీలు, దాని వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి, మరమ్మత్తుల కోసం వెంటనే ఆయా కంట్రాక్టర్‌ల నుండి కొటేషన్‌లు తెప్పించి, కంట్రాక్టర్‌ను నియమించారు. పనులు వేగంగా జరుగుతున్నాయి.**

**3. గతంలో లైబ్రరీ ఉన్న స్థలాన్ని పూర్తిగా క్లీన్ చేయించి, అభివృద్ధి పనుల కోసం సిద్ధం చేసి ఉంచారు.**

**4. అభివృద్ధి పనుల్ని వేగవంతం చేయడం కోసం కొత్త 'ప్రాపర్టి సబ్ కమిటి' ని ఏర్పాటు చేశారు. మాదిరెడ్డి కొండారెడ్డి కన్వీనర్‌గా వ్యవహరించే ఈ కమిటిలో సభ్యులుగా ముంబై మున్సిపల్ కార్పోరేషన్‌లో ఉన్నత అధికారిగా విధులు నిర్వహిస్తున్న అల్లె చక్రపాణి గారు, మహాసభ సీనియర్ సభ్యులు ఎ.ఎస్.ఆర్. కృష్ణప్రసాద్‌గారు. ప్రసిద్ధ అడ్వకేట్ సబ్బని రామ్‌దాస్‌గారు, మహాసభ సభ్యులు నీలి నాగేశ్ గారు, పూర్వ అధ్యక్షులు డా॥జి.హరికిషన్‌గారిని ఎంపిక చేశారు.**

**ధర్మకర్త గాలి మురళీధర్ ఈ సబ్ కమిటీకి కార్యదర్శిగా వ్యవహరిస్తారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లన్నీ గత ధర్మకర్తల మండలి, ఆర్కిటెక్చర్ టీం కలిసి చేశారనీ**



వాననీటి లీకేజీలను పరిశీలిస్తున్న ధర్మకర్తలు, పీఎస్‌సి సభ్యులు


**చైర్మెన్ బోగా సహదేవ్ తెలిపారు.**

**5. ఇంటీరియర్ పనులను పర్యవేక్షించేందుకు నియమించిన శశి ప్రభుకు చెందిన సిబ్బందిని గ్రౌండ్ ఫ్లోర్ అభివృద్ధి పనుల ప్లాన్‌లను తయారు చేసేందుకు రప్పించారు.**


**6. లిఫ్ట్ పనుల గురించి చర్చించేందుకు సదరు లిఫ్ట్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం జరిపారు. తరువాత పనులకు శ్రీకారం చుట్టేందుకు 26 ఆగస్ట్ నాడు ఉదయం 'వాస్తు పూజా, హవనం' నిర్వహించి, లిఫ్ట్ బిగించేందుకు ఆ కంపెనీకి 10 శాతం అడ్వాన్స్ చెక్కును అందించారు.**

దాంతో పాటే **ఫేజ్ 1** లో భాగంగా **రిసెప్షన్, ఆధునిక హంగులతో కూడిన స్టాఫ్ ఆఫీస్, మల్టీ పర్పస్ ఏసీ హాలు, కెఫెటేరియా** నిర్మాణం పనులు ఉండబోతున్నాయనీ **సహదేవ్‌గారు** తెలిపారు.

అనుకున్న పనులన్నీ అనుకున్న సమయంలో పూర్తయిపోయి **ఆంధ్ర మహాసభ కళకళలాడాలనీ కోరుకుందాం.**





ముఖ్యఅతిథి మండల గుర్నాథ్‌గారిని సన్మానిస్తున్న నిర్వాహకులు



గుర్నాథ్



ద్యావరిశెట్టి గంగాధర్



గట్టు నర్సయ్య



యెలిగేటి రాజ్‌కుమార్



సంగెవేని రవీంద్ర



వేముల మనోహర్



జక్కని శ్రీనివాస్

ఆగస్ట్ 14, 2022, ఆదివారం నాడు ఆంధ్ర మహాసభ ప్రాంగణంలో **'ఎన్నీల ముచ్చట్లు'** కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. **'ఎన్నీల ముచ్చట్లు'** అనే కార్యక్రమం ముంబై పరిసర ప్రాంతాల్లో ఉండే తెలుగు కవులు, రచయితల్ని ప్రోత్సహించేందుకు ప్రతి నెల నిండు పౌర్ణమికి అటూఇటుగా నిర్వహిస్తారు. కరోనా మూలంగా విధించిన లాక్‌డౌన్ మూలంగా అన్ని కార్యక్రమాలతో పాటే ఈ **'ఎన్నీల ముచ్చట్లు'** కార్యక్రమం కూడా నిరవధికంగా వాయిదా పడింది.


ప్రస్తుతం కరోనా తగ్గుముఖం పట్టడం, నూతన కార్యవర్గం అధికారం చేపట్టడం జరిగిన తర్వాత సాహిత్యపరంగా **'ఎన్నీల ముచ్చట్లు'** తొలి కార్యక్రమంగా నమోదైంది.


ఈ కార్యక్రమానికి పరిపాలనా శాఖ బాధ్యులైన **యెలిగేటి రాజ్‌కుమార్‌గారు అధ్యక్షత** వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, సామాజిక కార్యకర్త, కవి, రచయిత **మండల గుర్నాథ్‌గారు** ముఖ్యఅతిథిగా వేదిక నలంకరించారు. వారితో పాటు **ధర్మకర్తల మండలి కార్యదర్శి ద్యావరిశెట్టి గంగాధర్‌గారు, ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్‌గారు, సాహిత్య,క్రీడా విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర** కూడా వేదిక మీద ఆసీనులయ్యారు.

ప్రధాన కార్యదర్శి **వేముల మనోహర్‌గారు** ముందుగా సభకు స్వాగతం పలికారు. తర్వాత సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు **సంగెవేని రవీంద్ర** మాట్లాడుతూ, ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమాన్ని పున: ప్రారంభించడం ఆనందంగా ఉందనీ, రచయితలు, కవులు ప్రతి నెలా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అంతేగాకుండా, ఆయన మాట్లాడుతూ, 'సభలో నూతన కార్యవర్గం ఎంతో ఉత్సాహంగా ఉందనీ, చాలా మంది కొత్తగా ఎన్నిక కావడం వల్ల నూతన ఆలోచనలు పరిఢవిల్లుతాయనీ, ముఖ్యంగా, అధ్యక్షులు సంకు సుధాకర్‌గారు, ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్‌గారు, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు













కవులు, కార్యనిర్వాహక వర్గ సభ్యులు



ఎలిగేటి రాజ్‌కుమార్‌గారు, మిగతా పదాధికారులు, కార్యవర్గ సభ్యులు ఎంతో సహకరిస్తున్నారనీ, వారందరికీ ధన్యవాదములు తెలిపారు.

ప్రధాన కార్యదర్శి **వేముల మనోహర్‌గారు** మాట్లాడుతూ, ఆంధ్ర మహాసభలో నాణ్యమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు మేం కట్టుబడి ఉన్నామనీ..' అన్నారు. సభకు అధ్యక్షత వహించిన **యెలిగేటి రాజ్‌కుమార్‌గారు** మాట్లాడుతూ, 'ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమానికి వచ్చిన వారందరికీ ధన్యవాదములు.. మహాసభ నిర్వహించే ప్రతి కార్యక్రమానకి మీరంతా భారీ సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలనీ.. మహాసభ తెలుగు కళలకు, సాహిత్యానికి ఎప్పుడూ పెద్దపీట వేస్తుందనీ.. కార్యక్రమాల గురించి మంచి మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలనీ..' అన్నారు.

ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో **డాక్టర్ తాటి నరహరిగారు, పి.హెచ్.త్యాగరాజుగారు, నాగెల్ల దేవానంద్‌గారు, చిలుక వినాయక్‌గారు, గుబ్బల శ్రీనివాస్‌గారు, రాజులపల్లి ప్రతాప్‌గారు, గుండారి శ్రీనివాస్‌గారు, గాజుల నర్సారెడ్డిగారు, గుర్రం బాలరాజుగారు, నీరటి భూమన్నగారు, చిరుమర్తి యాదగిరిగారు, రాచర్ల మధుసూధన్‌గారు, గట్టు నర్సయ్యగారు** తదితరులు కవితా పఠనం గావించారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులందరినీ నగదు పురస్కారంతో పాటు పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు.

ముఖ్యఅతిథి **మండల గుర్నాథ్ గారు** మాట్లాడుతూ, **'ఎన్నీల ముచ్చట్లు** నిజంగానే వెన్నెల కురిపించాయనీ, కవులందరూ వివిధ అంశాలపై చక్కని కవితలు చదివి వినిపించారనీ, ఇలాంటి కార్యక్రమాలు కవులకు, రచయితలకు నూతన ఉత్తేజాన్ని కలిగిస్తాయనీ... సాహిత్య, కళలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆంధ్ర మహాసభ కార్యవర్గం అభినందనీయులని..' అన్నారు.

చివరగా సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు **సంగెవేని రవీంద్ర గారు** కూడా తన కవిత వినిపించారు. నూతనంగా ఎన్నికైన ధర్మకర్తలను, కార్యవర్గ సభ్యులను సభకు పరిచయం గావించారు.

ఈ కార్యక్రమంలో పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శి **జక్కని శ్రీనివాస్‌గారు,** సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి **తాళ్ళ లక్ష్మణ్‌గారు, సాహిత్య, క్రీడా విభాగ సంయుక్త కార్యదర్శి డా॥ గుజ్జేటి కృపేందర్‌గారు, కార్యవర్గ సభ్యులు వాసాల గంగాధర్‌గారు, అల్లె శ్రీనివాస్‌గారు, కొక్కుల రమేశ్‌గారు, జిందం భాస్కర్‌గారు, అల్లె శంకరయ్యగారు, చిల్వేరి గంగాదాస్‌గారు, సదుల రమేశ్‌గారు, వీరబత్తిని సత్యనారాయణగారు** తదితరులు పాల్గొన్నారు.

**సంయుక్త కార్యదర్శి జక్కని శ్రీనివాస్‌గారు** వందన సమర్పణ చేశారు.



# పుస్తకం


గాలి మురళీధర్
99678 29399







కొన్ని అక్షరాల కలయిక ఒక పదం
కొన్ని పదాల అమరిక ఒక వాక్యం
కొన్ని వాక్యాల సమూహం ఓ పేరా
కొన్ని పేరాల కచ్చులు ఒక పేజీ...

ఎన్నో పేజీల బంధమే ఓ పుస్తకం
అందులో..
ప్రతి పదం అర్థవంతమై
ప్రతి వాక్యం స్ఫూర్తిదాయకమై
ప్రతి పేరా ఓ సందేశమై
ప్రతి పేజీ మరో పేజీకి ప్రేరణగా
మారుతుందో అదే ఒక మంచి పుస్తకం...

ఏ జీవితమైతే అర్థవంతమైనదో
ఏ జీవితం స్ఫూర్తిదాయకమైనదో
ఏ జీవితం ఓ సందేశమౌనో
ఏ జీవితం ఓ ప్రేరణగా మారుతుంతో
అదే అసలైన మనిషి జీవితం...
మంచి పుస్తకమంటే అదే..!!

**జరిగిన కార్యక్రమం**



# ఆంధ్ర మహాసభలో
# స్వాతంత్ర్య అమృతోత్సవ వేడుకలు




పతాకావిష్కరణ కావిస్తున్న అధ్యక్షులు, పక్కన చైర్మెన్ కార్యవర్గ సభ్యులు

- **అధ్యక్షుడి చేతుల మీదుగా పతాకావిష్కరణ**
- **హాజరైన చైర్మెన్ బోగా సహదేవ్**
- **13 ఆగస్ట్ నాడు తొలిసారి పతాకావిష్కరణ**
- **విద్యుత్ కాంతుల్లో మహాసభ ధగధగలు**
- **కార్యవర్గ సభ్యుల నిరంతర కృషి**

కళలకు, సాహిత్య, క్రీడల వికాసానికి నిరంతరం పాటుపడుతున్న **ఆంధ్ర మహాసభలో**, జాతీయ పర్వదినమైన **'భారత స్వాతంత్ర్య అమృతోత్సవ వేడుకల్ని'** ఘనంగా నిర్వహించారు. మూడు రోజులు ముందుగానే ఆంధ్ర మహాసభను భారత జాతీయ పతాకంలోని మూడు రంగుల్ని ప్రతిబింబించే విద్యుత్ బల్బులతో అలంకరించారు. **13 ఆగస్ట్, 2022** రోజున మొదటి సారి ఆంధ్ర మహాసభలో త్రివర్ణ పతకాన్ని ఎగరవేశారు. పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు **యెలిగేటి రాజ్‌కుమార్,** ప్రధాన కార్యదర్శి **వేముల మనోహర్,** పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శి **జక్కని శ్రీనివాస్,** సాహిత్య క్రీడా విభాగపు సంయుక్త కార్యదర్శి **డా॥గుజ్జేటి కృపేందర్,** కార్యవర్గ సభ్యులు **అల్లె శ్రీనివాస్, వీరబత్తిని సత్యనారాయణ** తదితరులు




త్రివర్ణ పతాకంతో యువ కార్యవర్గం

విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని మూడు రోజుల ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు ఆవిష్కరించారు.

**15 ఆగస్ట్, 2022 రోజు**

75 వసంతాల భారత స్వేచ్ఛామృతోత్సవాలను పురస్కరించుకొని ఆంధ్ర మహాసభ ప్రాంగణంలో అధ్యక్షులు **సంకు సుధాకర్** చేతుల మీదుగా పతాకావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు **సంకు సుధాకర్** మాట్లాడుతూ, **'ఎందరో అమర వీరుల త్యాగఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందనీ, మన దేశం ప్రగతి పథంలో పరుగెత్తాలంటే మనమంతా బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని..'** అన్నారు.

అంతేగాకుండా, **'మహాసభలో నూతన ధర్మకర్తల మండలి, కార్యవర్గం ఎంతో ఉత్సాహంతో విధులు నిర్వహిస్తున్నారనీ, మహాసభ అభివృద్ధి పనులు కూడా వేగవంతం అవుతున్నాయనీ, ఆధునిక కాలానికి అనుగుణంగా ఆంధ్ర మహాసభను తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామనీ, నూతనంగా ఎన్నికైన ధర్మకర్తలకు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు..'** తెలిపారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి **చైర్మెన్ బోగా సహదేవ్** కూడా మాట్లాడుతూ అందరికీ శుభాకాంక్షలు అందించారు. మహాసభలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రణాళికలను వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షుడితో పాటు, ధర్మకర్తల మండలి చైర్మెన్ **బోగ సహదేవ్,** ధర్మకర్తల మండలి కార్యదర్శి **ద్యావరిశెట్టి గంగాధర్,** ధర్మకర్త **గట్టు నర్సయ్య,** పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు **యెలిగేటి రాజ్‌కుమార్,** ప్రధాన కార్యదర్శి **వేముల మనోహర్,** పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శి **జక్కని శ్రీనివాస్,** సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి **తాళ్ళ లక్ష్మణ్,** కార్యవర్గ సభ్యులు **వాసాల గంగాధర్, కొక్కుల రమేశ్, సదుల రమేశ్, చిలివేరి గంగాదాస్, జిందం భాస్కర్, అల్లె శ్రీనివాస్** తదితరులు, జీవిత సభ్యులు పాల్గొన్నారు. సంయుక్త కార్యదర్శి **జక్కని శ్రీనివాస్** వందన సమర్పణ చేశారు.



## మహిళా శాఖ ఆధ్వర్యంలో
# వరలక్ష్మి వ్రతం

అమ్మవారి ఆశీస్సులు ఉంటే అసాధ్యం ఏదీ లేదంటారు. **ఆంధ్ర మహాసభలో మహిళా శాఖకు** ఒక విశిష్టమైన స్థానం ఉంది. ముంబైలోని తెలుగు మహిళల్లో సామాజిక చైతన్యాన్ని పెంచడానికి, సాంప్రదాయ పరిరక్షణ కోసం **మహిళా శాఖ** కొన్ని దశాబ్దాలుగా ఎంతో కృషి చేస్తూ వస్తోంది.

అదే క్రమంలో..

ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో నిర్వహించుకునే **'వరలక్ష్మీ వ్రతాన్ని'** ఈ సంవత్సరం కూడా జరుపుకున్నారు.

శుక్రవారం, 26 ఆగస్ట్, 2022 రోజు ఉదయం 11 గంటలకు మహాసభ ప్రాంగణంలోని డైనింగ్ హాలులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. **వేద పండితులు మోహన్ పంతులుగారు** శాస్త్రోక్తంగా మంత్రోచ్చారణ చేస్తుండగా మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని కొలుచుకున్నారు.

మహిళా శాఖ అధ్యక్షురాలు **బెహరా లలిత,** కార్యదర్శి **టి.అపరాజిత** ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా శాఖ సభ్యులు **పిల్లమారపు పద్మ, ఎమ్.మేఘమాలతో** పాటు **బోగా జ్యోతిలక్ష్మి, సంగెవేని విజయ, బోగ వరలక్ష్మి, శ్యామల, అనిత** తదితరులు పాల్గొన్నారు.

వచ్చిన మహిళలందరికీ శ్రీఫలాలు, పళ్ళు, ప్రసాదం అందించారు.



వ్రతమాచరిస్తున్న మహిళాశాఖ సభ్యులు



# జర నవ్వుకోండ్రి...!

ఒక మర్యాదస్తుడైన భర్త తన స్నేహితుడితో ఈ రకంగా చెప్పుకున్నాడు..

"పాతికేళ్ళ క్రితం, మా పెళ్లైన కొత్తలో, హనీమూన్‌కు ఒక హిల్ సెంటర్‌కి వెళ్ళాం. నా భార్య గుర్రం ఎక్కుతా అని ముచ్చట పడింది. 'సరే..' అని ఇద్దరం చెరో గుర్రం ఎక్కాం.. మా ఆవిడ ఎక్కిన గుర్రం ఎందుకో భయపడి, కొద్ది దూరం వెళ్ళాకా ఆమెను కింద పడేసింది. ఖంగుతిన్న నా భార్య గుర్రం కేసి వేలు పెట్టి చూపిస్తూ..

'ఫస్ట్ టైం..!' అంది.. నా గుర్రం సాఫీగానే సాగుతోంది. నా భార్య మళ్లీ గుర్రం ఎక్కింది.

ఓ ఫర్లాంగ్ దూరం వెళ్ళగానే మా ఆవిడ ఎక్కిన పెంకి గుర్రం మళ్ళీ నా శ్రీమతిని ఒక్క ఉదుటున కిందికి తోసేసింది. ఈ సారి మా ఆవిడ కోపం నసాళానికి అంటింది. తీవ్రంగా ఆమె గుర్రం వైపు చూపుడు వేలు చూపిస్తూ..

'సెకండ్ టైం..!' అంది.

మళ్లీ మా ఆవిడి అదే గుర్రాన్ని ఎక్కింది. ప్రయాణం సాగుతోంది. ఇంక హొటల్‌కి కిలో మీటర్ దూరంలో ఉన్నాం. 10 నిమిషాల్లో చేరిపోతం అనగా మరోమారు మా ఆవిడ ఎక్కిన గుర్రం భీకరంగా సకిలించి, ఒక్కగెంతు గెంతి మా ఆవిడ్ని కిందికి విసిరేసింది.

ఆవేశంతో ఊగిపోయిన నా భార్య..

'థర్డ్ టైమ్..!' అంటూ హ్యాండ్ బ్యాగ్ నుంచి పిస్టల్ తీసి, గుర్రానికి గురిపెట్టి దానిపై బుల్లెట్ల వర్షం కురిపించి, చంపేసింది.

అది చూసి నా మతిపోయింది.

ఎంతైనా మూగజీవం కదా..! దానికేం తెలుస్తుంది..? నాకు కోపం వచ్చి నా భార్యను..

'నీకేమైనా మెంటలా..? లేక నువ్వు సైకోవా..? కొద్దిగా కూడా కనికరం లేదా నీకు.. యూ ఫూల్..!' అని తిట్టేశాను.

వెంటనే నా భార్య నా వైపు తీక్షణంగా చూసి, చూపుడు వేలును నా వైపు తిప్పి..

'ఫస్ట్ టైం..!' అంది.

అంతే..! ఇంక నా వైవాహిక జీవితంలో ఇప్పటి దాకా మా మధ్య ఎలాంటి గొడవల్లేవు.." అన్నాడు ఆ ఆదర్శ భర్త

(సోషల్ మీడియాలో వైరల్ అయిన సందేశం)

# మీ సేవలో... మహాసభ




ఆంధ్రమహాసభ అంటే కేవలం వినోద కార్యక్రమాల కేంద్రం మాత్రమే కాదు...ప్రతి మనిషి జీవితాన్ని చైతన్యపరిచేవిజ్ఞాన భాండారం...!!

## క్రీడలకు ప్రోత్సాహం




తెలుగు యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు మహాసభ తీవ్రంగా కృషి చేస్తోంది. చదరంగం, క్యారం, స్కేటింగ్ శిక్షణా తరగతుల్ని నిర్వహిస్తోంది. వాలీబాల్, క్రికెట్, కబడ్డీ జట్టుల్ని ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా జరిగే టోర్నమెంటుల్లో పాల్గొనేందుకు సహకరిస్తోంది.

## ఆధ్యాత్మిక వెలుగుల కోసం



మనిషికి మానసిక ప్రశాంతతని కలిగించేందుకు దోహద పడేవి ఆధ్యాత్మిక కేంద్రాలే. మహాసభ ప్రాంగణంలోనే శ్రీవెంకటేశ్వర మందిరం ఉంది. నిత్యపూజలు జరుగు తుంటాయి. నిశ్శబ్దంగా ధ్యానం చేసుకునేందుకు ప్రత్యేక హాలు కూడా ఉంది. మీరెప్పుడైనా వచ్చి ఆ దేవదేవుణ్ణి దర్శించుకోవచ్చు. మొక్కులు తీర్చుకోవచ్చు. మోక్షమార్గంలో తరించవచ్చు...

**మహాసభ... మనందరి సభ... రండి...! కార్యక్రమాలు నిర్వహిద్దాం... విజయవంతం చేద్దాం...!!**

## మరిన్ని విశేషాలు



మహారాష్ట్ర గవర్నర్ నివాసమైన రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమానికి ఆంధ్ర మహాసభ అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు యెలిగేటి రాజ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. వీరితో పాటు ప్రముఖ నటుడు సుమన్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ భగత్ సింగ్ ఖోషియారి ఆంధ్ర మహాసభ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



ఆంధ్ర మహాసభలో నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత, చాలా కాలం నుండి ఆగిపోయిన పలు కార్యక్రమాలు వేగం పుంజుకుంటున్నాయి. అందులో భాగంగా క్రీడా సంబంధిత వ్యవహారాలు కూడా మరుగునపడ్డాయి. గణేశో త్సవాల సందర్భంగా మహాసభ జింఖానాలో క్యారం ఆటల్ని మళ్ళీ ప్రారంభిం చారు. అధ్యక్షులు సంకు సుధాకర్, ఉపాధ్యక్షులు డా॥రాధా మోహన్, సంగెవేని రవీంద్ర పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యెలిగేటి రాజ్ కుమార్ స్ట్రైకర్ కొట్టి క్యారం ఆటను ప్రారంభించారు. ఆసక్తి ఉన్నవారు వచ్చి ఆడుకోవచ్చు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్, సంయుక్త కార్యదర్శి జక్కని శ్రీనివాస్, సభ్యులు సదుల రమేశ్, చిల్వేరి గంగా దాస్, కొక్కుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**జరిగిన కార్యక్రమం**




ముఖ్యఅతిథులు, కళాకారులు, నిర్వాహకులు

# బోనాల పండుగ సంబరాలు

**ఆంధ్ర మహాసభ ఆడిటోరియంలో** ఆదివారం 28 ఆగస్ట్, 2022 రోజున సాయంత్రం **'బోనాల పండగ సంబరాలు'** పేరుతో జరిగిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. **మహాసభ సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షురాలు రాధా మోహన్ మేకల**, సంయుక్త కార్యదర్శి **తాళ్ళ లక్ష్మణ్** ఆధ్వర్యం లో ఎంతో ఉత్సాహభరితంగా జరిగాయి.

**ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్** స్వాగతం పలికిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా **డాక్టర్ మేక విజయ పాపారావు, జస్టిస్ మేక రాజ్యలక్ష్మి పాపారావు,** గౌరవ అతిథులుగా కళారత్న **సిల్వెస్టర్ తోట** హాజరయ్యారు. **సిల్వెస్టర్** చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా ముఖ్య అతిథులు మాట్లాడుతూ **మహాసభ ఔన్నత్యాన్ని, కళల పోషణకు రక్షణగా ఉంటూ, అందరూ కలిసి గౌరవప్రదమైన ఈ మహాసభకు పూర్వవైభవాన్ని తీసుకురావాలని పిలుపునిచ్చారు.**




జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు




ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేయాలనీ అన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా వరంగల్‌లోని కాకతీయ నృత్య కళా క్షేత్రానికి చెందిన **వెంపటి వెంకటనారాయణ,** గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత **డా॥శాంతికృష్ణ ఆచార్య** సారథ్యంలో **వెంపటి శ్రావణి,** శిష్యబృందం ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది.

గణపతి స్తుతితో ప్రారంభించిన ఈ నృత్య కార్యక్రమం **బతుకమ్మ తల్లి** ప్రాముఖ్యత గురించి చిన్నారులు వివరించిన తీరు ప్రేక్షకుల్ని మంత్రముగ్దుల్ని చేసింది. **వెంపటి శ్రావణి** శిష్య బృందం చేసిన నృత్యం, ఇజ్రాయిల్ నుంచి వచ్చేసిన **కుమారి శైనా లెబాస్** నవరసాలు ప్రదర్శిస్తూ చేసిన భరత నాట్యం ప్రేక్షకుల కరతాళ ధ్వనులు అందుకున్నాయి.

అనంతరం **సిల్వెస్టర్** చేసిన మిమిక్రీ, వెంట్రిలాక్విజం మైమరపింప జేసింది.

**వేంపటి వేంకట నారాయణ** పర్యవేక్షణలో జరిగిన జానపద నృత్యం, బోనాల సంబరాల్లో జరిగిన ఆట, పాటలతో వేదిక దద్దరిల్లిపోయింది.

ఈ కార్యక్రమంలో **వేంపటి శ్రావణి, శైనా లెబానా, కౌశిక్, నాగర్ష, యశస్వి, జాహ్నవి, కీర్తన, జ్ఞాన చెల్వి, సరిచందన, విశ్వజా, మౌనిక, వర్షిత, అభిజ్ఞ, వైష్ణవి, స్ఫూర్తి** తదితర చిన్నారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

ఈ సందర్భంగా కళాకారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మాన పత్రం, మెమెంటో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మహాసభ **అధ్యక్షుడు సంకు సుధాకర్, ధర్మకర్తల మండలి చైర్మెన్ బోగ సహదేవ్, ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షుడు యెలిగేటి రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు, పదాధికారులు రాధామోహన్ మేకల, జక్కని శ్రీనివాస్, తాళ్ళ లక్ష్మణ్, గుజ్జేటి కృపేందర్, బింగి సత్యనారాయణ, ద్యావరిశెట్టి అనుపమ, వాసాల గంగాధర్, అల్లె శ్రీనివాస్, అల్లె శంకరయ్య, కొక్కుల రమేశ్, జిందం భాస్కర్, సదుల రమేశ్, వీరబత్తిని సత్యనారాయణ, చిల్వేరి గంగాదాస్, మహిళాసభ్యులు, జీవిత సభ్యులు** పాల్గొన్నారు.

❀❀❀

## 'సంచిక–సాహితీ ప్రచురణ'
## నూతన కథల సంకలనానికి కథలకు ఆహ్వానం

**ఎన్నో విశిష్టమైన కథల సంకలనాల తర్వాత, సంచిక-సాహితీ ప్రచురణలు సంయుక్తంగా తెలుగులో తొలి సారిగా, రామ కథల సంకలనం, 'రామ కథాసుధ' అనే పేరుతో ప్రచురింప తల పెట్టింది. రామాయణాన్ని అర్థం చేసుకుని రామాయ ణంలోని పాత్రల వ్యక్తిత్వాలను అవగాహన చేసుకుని, రామాయణంలో పొందుపరి చిన సార్వజనీన సత్యాలను జీర్ణించుకుని తాము గ్రహించిన సత్యా లను ఆసక్తికరమైన కథల రూపంలో ఆవిష్కరించే రచనలకు ఆహ్వానం పలుకుతున్నాం. రామాయణ రహస్యాలను విప్పి చెప్పే ఈ కథా సంకలనం-2022 దీపావళికి వెలువడుతుంది.**

మీ కథలు అందవలసిన చివరి తేదీ: సెప్టెంబర్ 30, 2022, **నిడివి పరిమితి లేదు.**

**కథలను** kmkp2025@gmail.com **అనే ఈమెయిల్‌కు పంపాలి. పోస్టు ద్వారా, కొరియర్ ద్వారా అయితే..**

**ఫ్లాట్ నంబర్ 32, హౌజ్ నంబర్ 8-48,**
**రఘురామ నగర్ కాలనీ,**
**ఆదిత్య హాస్పిటల్ లేన్, దమ్మాయిగూడా,**
**హైదరాబాద్-83 కు పంపాలి.**

**వివరాలకు ఫోన్ నం: 98496 17392 ను సంప్రదించండి.**

### ఆంధ్ర మహాసభలో
## జరగబోయే కార్యక్రమాలు

**తేది: 24, సెప్టెంబర్ 2022 న** గానగంధర్వుడు **ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం** సంస్మరణలో ప్రముఖ కళాకారుల చేత గాన కచేరీ.

**తేది: 11 సెప్టెంబర్, 2022 రోజున**

**'ఎన్నీల ముచ్చట్లు'** కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల నుండి ఒక ప్రఖ్యాత రచయితను ఆహ్వానించనున్నారు. స్థానిక కవులచే **కవి సమ్మేళనం** నిర్వహించడం, **సాహిత్యపరమైన ముచ్చట్లు** చెప్పుకోవడం, **భాషా వికాసం పై చర్చాగోష్టి** నిర్వహించడం తదితర అంశాలెన్నో ఉంటాయి.

**తేది: 18 సెప్టెంబర్, 2022 రోజున**

**'తెలుగు భాషా దినోత్సవాలు'** నిర్వహించనున్నారు. 29 ఆగస్ట్ 2022న **గిడుగు రామ్మూర్తి** జయంతి సందర్భంగా, 13 సెప్టెంబర్ 2022 న **కాళోజీ నారాయణరావు జయంతి** సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాలు జరుపుకోవడం జరగుతుంది. కానీ, ముంబై మహానగరంలో వివిధ రకాలైన అంశాలను పరిగణలోకి తీసుకొని వీలైనంత వరకు అందరికీ అనువుగా ఉండాలనీ **18 సెప్టెంబర్ నాడు** ఈ భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఆ మహనీయులిద్దరి గురి ంచి ప్రసంగాలతో పాటు, **స్థానిక రచయితలు ఇటీవల వెలువ రించిన నూతన పుస్తకాల పరిచయ సభ**, తెలుగు రాష్ట్రాల నుంచి ఆహ్వానించిన ప్రముఖుల సందేశాలు, సాహిత్యం, భాషావికాసంకు చెందిన పలు అంశాలు ఉంటాయి.



# మన ఆంధ్ర మహాసభ
## సంక్షిప్త సంగతులు

-సంగెవేని రవీంద్ర

- **1928లో స్థాపన**
- **శిష్టల వెంకటరావు, కంచర్ల జానకీరామయ్య, గుమ్మడపల్లి అనంత పద్మనాభస్వామి, పాత్రుని వెంకటనారాయణ సంస్థాపకులు**
- **ప్రస్తుత భవన స్థలాన్ని కెటాయించిన మాజీ ముంబై మున్సిపల్ కమీషనర్ సోమంచి యజ్ఞన్న శాస్త్రి**
- **తెలుగు భాష, సాహిత్యం, కళలు, క్రీడల వికాసం**

ముంబై మహానగరానికి గుండెకాయ లాంటి దాదర్ ప్రాంతంలో తెలుగు స్వాభిమానానికి ప్రతీకగా నిలిచి ఉన్న **'ది బొంబాయి ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా'**, గత తొమ్మిది దశాబ్దాలుగా ప్రవాస తెలుగు వారిలో మాతృభాషా, సాహిత్య, సంస్కృతుల, కళల కాంతి పూలను వికసింప చేస్తున్న అతి పెద్ద సంస్థ. నిరంతరం మహారాష్ట్ర తెలుగు వారి కోసం సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, విద్యా, వైద్య, క్రీడా రంగాల్లో కూడా విశిష్టమైన సేవలందిస్తోంది.

**చరిత్ర:**

1924-25 ప్రాంతంలో దాదర్‌లోని పార్శీకాలనీలో సీమాంధ్ర ప్రాంతానికి చెందిన ఉన్నత ఉద్యోగులు **'ఆంధ్ర హెూమ్'** మరియు **'ఆంధ్ర నిలయం'** అనే సంస్థల్ని స్థాపించుకున్నారు. ఇంచు మించు అదే కాలంలో ప్రస్తుత **ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్‌గా** పేరు మార్చుకున్న **విక్టోరియా టెర్మినస్‌కు** ఎదురుగా ఉన్న **కాపిటల్ సినిమా** భవనంలో **'బొంబాయి ప్రొవిన్సియల్ ఆంధ్ర మహాసభ'** అనే సంస్థ కూడా మనుగడలో ఉండేది.

సంస్థలు వేరైనప్పటికీ లక్ష్యం ఒకటే గనక ఇలా వేర్వేరు సంస్థల నిర్వహణ వల్ల అదనంగా వచ్చే ప్రయోజనం తక్కువే అని గ్రహించిన గౌరవనీయులు **శిష్టల వెంకటరావు, కంచర్ల జానకీరామయ్య, గుమ్మడపల్లి అనంత పద్మనాభస్వామి, పాత్రుని వెంకటనారాయణ** లాంటి ప్రముఖులు అంతా కలిసి మూడు సంస్థల్ని విలీనం చేసి...




తెలుగు వెలుగుల మహాసభ

1928లో **'ది బొంబాయి ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా'** ను దాదర్ ప్రాంతంలో స్థాపించారు.

**ప్రస్తుత భవనం:**

తెలుగేతర రాష్ట్రమైన మహారాష్ట్రలో తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలబడ్డ ప్రస్తుత భవనాలున్న స్థలాన్ని ఒకప్పుటి ముంబయి మున్సిపల్ కమీషనర్ స్వర్గీయ **సోమంచి యజ్ఞన్న శాస్త్రిగారు** కెటాయించారు. ఆ మహనీయుడి తెలుగు భాషాభిమానం వల్ల ఈనాడు **బొంబాయి ఆంధ్ర మహాసభ** సగర్వంగా తలెత్తుకు నిలబడింది.

**మహాసభ లక్ష్యాలు:**

మహారాష్ట్ర, ముఖ్యంగా ముంబయి పరిసర నగరాల్లో నివసిస్తున్న తెలుగువారిలో భాషాభిమానాన్ని పెంచడం, తెలుగు కళలు, సాహిత్యాన్ని పరిరక్షించడం, తెలుగు యువతలో క్రీడాభిమానాన్ని రగిలించడం, తెలుగు వారికి ఇతోధికంగా సేవలందించడం, తెలుగు రోగులకు స్వల్ప అద్దెతో వసతి కల్పించడం, తెలుగు రచయితలను ప్రోత్సహించడం, తెలుగు పండుగలను నిర్వహించడం లాంటి ఎన్నో లక్ష్యాలను **ఆంధ్ర మహాసభ** చిత్త శుద్ధితో నిర్వహిస్తోంది.

అంతేగాక, ప్రతి నెలా తెలుగు రాష్ట్రాల నుండి కళాకారులను, సాహితీవేత్తలను, జానపద కళాకారులను, మేధావులను ఆహ్వానించి ఎన్నో కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తోంది.



సోమంచి యజ్ఞన్న శాస్త్రి

**ఆంధ్ర మహాసభను సందర్శించిన ప్రముఖులు:**

శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతిగారు, సామవేదం షణ్ముఖ శర్మగారు, విజయేంద్ర సరస్వతీ స్వామిగారు, శృంగేరి పీఠం భారతీతీర్థస్వామిగారు, త్రిదండి చిన్న జీయర్‌స్వామిగారు, దత్త పీఠం గణపతి సచ్చిదానంద స్వామిగారు, కుర్తాళం చిదానంద స్వామిగారు లాంటి ఎందరో ఆధ్యాత్మికవేత్తలు ఆంధ్రమహాసభ ను పునీతం చేశారు.

శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణగారు, పండిట్ రవి శంకర్‌గారు, పండిట్ భీంసేన్ జోషిగారు, ఏల్చూరి రాఘవరావు గారు, ఎమ్మెస్ సుబ్బలక్ష్మిగారు, ద్వారం వెంకటస్వామినాయుడు గారు, ఈమని శంకరశాస్త్రిగారు, చిట్టిబాబుగారు, మాండలీన్ శ్రీనివాస్‌గారు లాంటి సంగీత విద్వాంసులు ఆంధ్రమహాసభలో కచేరీలు నిర్వహించి ఇక్కడి తెలుగువారిని ధన్యుల్ని చేశారు.

మాస్టర్ వెంపటి చిన సత్యంగారు, వేదాంతం సత్యనా రాయణ శర్మగారు, యామినీ కృష్ణమూర్తిగారు, మీనాక్షీ శేషాద్రి గారు, హేమామాలినిగారు, రాజా మరియు రాధారెడ్డిగారు లాంటి ఎందరో ప్రముఖ నృత్యకళాకారులు తమ కళను ఆంధ్ర మహాసభ వేదికపై ప్రదర్శించి ముంబయి తెలుగువారికి మరిచి పోలేని మధురస్మృతుల్ని దారాదత్తం చేశారు.

కిషోర్‌కుమార్, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంగారు, పి.సుశీలగారు, మాదపెద్ది సురేశ్‌గారు, చిత్రగారు, వాణీ జయరాంగారు, వంగపండుగారు, గజల్ శ్రీనివాస్‌గారు, వీరితో పాటు ప్రస్తుతం సినీరంగంలో ప్రముఖ గాయకులుగా చెలామణి అవుతున్న ఎందరో గాయకశిరోమణులు **ఆంధ్ర మహాసభ** ఆతిథ్యాన్ని స్వీకరించారు.

కవితా దర్పణం



## నదీ..కాలం ఒకే తీరు


చింతకింది శంకర్
96193 06414




కాలం.. నదీ రెండూ ఒకే తీరు
వేగంగా ప్రవహిస్తాయి.. పరుగెడుతాయి
ఉధృతంగా, ఉల్లాసంగా, ఉత్తేజంగా
అప్పుడప్పుడు అలవోకగా..

ఎన్నెన్నో మలుపులు తిరుగుతూ
ఏనాడు వెనక్కి రాకుండా
ఎత్తుపల్లాలను ఎదిరిస్తూ
ఎదురు దెబ్బలను కాస్తూ
ఆగుతూ..ఊగుతూ.. పక్కకి తొలుగుతూ
మున్ముందుకు సాగుతూ
గమ్యం వైపు అలా.. అలా..
నదైనా..కాలమైనా గమనం ఒకేతీరు..!

ప్రవాహ జలాల్లో ఈత కొడుతుంటాం
మునిగి తేలుతుంటాం
ఒక్కోసారి ఎదురీదుతుంటాం..
నావనో, పోచనో పట్టుకొని
తీరం చేరుకుంటాం..
కాల ప్రవాహంలో కూడా అంతే..!

ఒక్కసారి తాకిన నదిని
మళ్ళీ తాకలేనట్టు..
కాలంలోని ఏ క్షణం కూడా
ఎన్నటికీ తిరిగిరాదు..!!




డాక్టర్ సి.నారాయణరెడ్డిగారు, డాక్టర్ ఎన్.గోపిగారు, డా॥కె. శివారెడ్డిగారు, యద్దనపూడి సులోచనరాణిగారు, యండమూరి వీరేంద్రనాథ్‌గారు, బి.వి.పట్టాభిరామ్‌గారు, అద్దేపల్లి రామ్మో హనరావుగారు, డా॥తిరునగరిగారు, దర్భశయనం శ్రీనావాసా చార్యులుగారు, ఎండ్లూరి సుధాకర్‌గారు, కె.వి.నరేందర్‌గారు, పెద్దింటి అశోక్‌కుమార్‌గారు, వరవరరావుగారు, జూకంటి జగ న్నాథంగారు, అన్నవరం దేవేందర్‌గారు, అనుమాండ్ల భూమయ్యగారు, ఎస్వీ సత్యనారాయణగారు, ఆచార్య టి.గౌరీశంకర్‌గారు, మునిరత్నం నాయుడుగారు, బైస దేవదాస్ గారు, మసన చెన్నప్పగారు, రామా చంద్రమౌళిగారు, నలిమెల భాస్కర్‌గారు, డా॥బాపురెడ్డిగారు, వడ్డెపల్లి కృష్ణగారు, యాకూబ్ గారు, ఘంటశాల నిర్మలగారు, ద్వానాశాస్త్రిగారు, మండలి బుద్ధప్రసాద్‌గారు, గుడిపాటిగారు, నందిని సిద్ధారెడ్డిగారు, సామల రమేశ్‌బాబుగారు, అందెశ్రీగారు, బి.ఎస్.రాములు గారు, ప్రభాకర్ జైనీగారు, పొలప్రగడ రాజ్యలక్ష్మిగారు, చంద్రశేఖర్‌ఆజాద్‌గారు, వాసిరెడ్డి నవీన్‌గారు, పత్తిపాక మోహన్‌గారు, సుధామగారు, ఎస్.ఆర్.భల్లంగారు, ఆచార్య పిల్లమారపు రాములు గారు, జూలూరు గౌరీశంకర్‌గారు, వరవరరావుగారు, వంగపండు ప్రసాద్‌గారు లాంటి ఎందరో సాహితీ శిఖరాగ్రాలు, మేధావులు **ఆంధ్ర మహాసభలో** సాహిత్య సుగంధాలను వెదజల్లారు.

ఈ క్రమం ఇంకా కొనసాగుతూనే ఉంది.

వీరే గాకుండా ఎందరో **తెలుగు రాజకీయ నాయ కులు, మంత్రులు, సమాజ సేవకులతో పాటు స్థానిక మరాఠీ ప్రముఖులు** కూడా ఎందరో ఆంధ్ర మహాసభను సందర్శించారు.

అవధాన ప్రక్రియతో తెలుగుకు విశిష్ట స్థాయిని కలిగిస్తున్న అవధాన చక్రవర్తులెందరో ఆంధ్ర మహాసభలో తమ కళను ప్రదర్శించి తెలుగు భాషాభిమానాన్ని పెంచేందుకు దొహదపడ్డారు.

**గ్రంథాలయం:**

**ఆంధ్ర మహాసభలో కాశీనాథుని నాగేశ్వరరావు పంతు లుగారి** పేరు మీద అతిపెద్ద గ్రంథాలయం ఉంది. ఈ గ్రంథా లయంతో దాదాపు 10 వేల అమూల్యమైన గ్రంథాలున్నాయి. **ప్రాచీన సాహిత్యం నుండి ఆధునిక సాహిత్యం** వరకు అన్ని రకాల పుస్తకాలు ఇక్కడ లభ్యంగా ఉన్నాయి. తెలుగుతో పాటు మరాఠీ, హిందీ, ఇంగ్లీష్ పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

**మహిళాశాఖ:**

తెలుగు మహిళల్లో చైతన్య వికాసాన్ని పెంచడం, **తెలుగు సాంప్రదాయాల్ని** కాపాడడం కోసం ప్రత్యేకంగా ఒక **మహి ళాశాఖ** కూడా ఉంది. మహిళలకు సంబంధించిన **ఆటలు, పాట లు, బతుకమ్మలు** లాంటి ఎన్నో కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు.

**శ్రీ వెంకటేశ్వర మందిర్:**

**ఆంధ్ర మహాసభ** ప్రాంగణంలో ప్రత్యేకంగా **శ్రీ వేంకటే శ్వర స్వామి** మందిరాన్ని నిర్మించారు. దీనికోసం ప్రత్యేక కార్య వర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఇక్కడ శ్రీవారికి నిత్యపూజలు జరుగుతుంటాయి.

**వివాహ వేదిక:**

ఈ పరాయి రాష్ట్రంలో తెలుగు వారికి తెలుగు సంబ ంధాలు కూర్చిపెట్టడానికి ప్రత్యేకంగా ఒక వివాహ వేదిక కూడా ఉంది. సమయానుసారంగా వివాహ వేదికలు నిర్వహించి తెలుగువారిక తమదైనతీరులో సేవలందిస్తోంది.

**మరికొన్ని మైలు రాళ్ళు:**

ఆంధ్ర మహాసభ **1957లో రజతోత్సవ వేడుకల్ని, 1982లో స్వర్ణోత్సవ వేడుకల్ని, 1992లో వజ్రోత్సవ వేడుకల్ని, 2007లో అమృతోత్సవ వేడుకల్ని** జరుపుకొంది.

**తెలుగు విశ్వవిద్యాలయంతో అనుబంధం:**

**ఆంధ్ర మహాసభ,** హైదరాబాద్‌లోని **తెలుగు విశ్వవిద్యాలయం** సహకారంతో జాతీయ స్థాయి కార్యక్రమాలెన్నో నిర్వహించింది. పలు సందర్భాల్లో **తెలుగు విశ్వవిద్యాలయానికి** చెందిన **కళాకారులు, గాయకులు ఆంధ్ర మహాసభకు** విచ్చేసి ఇక్కడి శ్రోతల్ని, ప్రేక్షకుల్ని రంజింప చేశారు.

**మహారాష్ట్ర తెలుగు రచయితల పుస్తక ప్రచురణలు:**

ప్రతి ఉగాది సందర్భంగా మహారాష్ట్రలోని తెలుగు రచ యితల రచనలు సేకరించి ప్రత్యేక సంచికల్ని ప్రచురిస్తోంది. గత ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని, **సంగెవేని రవీంద్ర సంపాదకత్వంలో 45 మంది కవులు, రచయితల** రచనలతో **'మాకు మేమే'** అనే సంచికను ప్రచురించారు.

గతంలో కూడా **దర్పణం, దూరతీరాలు** అనే కవితా సంపుటాలు ప్రచురించారు.

**దర్పణం పేరుతో మాసపత్రిక:**

**సోమంచి యజ్ఞన్నశాస్త్రిగారి** హయాంలో **'మహేంద్ర ' పేరుతో వార్తా** కరపత్రికను ప్రచురించేవారు. ప్రస్తుతం దాదాపు మూడు వేల ప్రతులతో ప్రతి నెల **దర్పణం** అనే మాసపత్రికను వెలువరిస్తున్నారు. ఈ మాసపత్రికలో మహాసభ కార్యక్రమ వివరాలు, సంబంధిత సమాచారంతో పాటు **కథలు, కవితలు, వ్యాసాలు** తదితర శీర్షికలతో పూర్తిస్థాయి మాసపత్రికలా వెలువరిస్తున్నారు.

**కొనసాగుతున్న కార్యక్రమాలు:**

ప్రస్తుతం **ఆంధ్ర మహాసభ** మారుతున్న కాలానితో పాటు పలు మార్పులు సంతరించుకుంటోంది. వసతి గదులు మరమ్మత్తులు పూర్తయ్యాయి. సభాప్రాంగణాన్ని ఆధునీకరించే ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

**మరికొన్ని సేవలు:**

నిరుపేద తెలుగు **విద్యార్థులకు ఆర్థిక సహాయం** అందిస్తోంది. **రోగులను** కూడా ఆదుకుంటోంది. తెలుగు యువతలో **క్రీడాస్ఫూర్తిని** పెంచేందుకు **వాలీబాల్, క్రికెట్, చదరంగం, కబడ్డీ, స్కేటింగ్, క్యారం** లాంటి టీంలను ఏర్పాటు చేసుకొని రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఆడేందుకు పంపిస్తోంది.

తెలుగు పాత్రికేయులకు, రచయితలకు రాయితీలు అందిస్తున్నారు. **కవులకు నగదు పురస్కారాన్ని** అందిస్తున్నారు.

ప్రతి నెల ఒక సాంస్కృతిక కార్యక్రమం, ఒక సాహిత్య కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల కోసం మన తెలుగు రాష్ట్రాల నుండి ఆయా రంగాల ప్రముఖుల్ని ఆహ్వానించడం పరిపాటిగా వస్తోంది.

ఇలా బహుముఖీన సేవలందిస్తున్న **ఆంధ్ర మహాసభ, ముంబయి పరిసర నగరాల్లోని ద్విశతాధిక** సంస్థలకు మాతృసంస్థగా పేరుపొందింది.

ఒకప్పుడు సీమాంధ్రకు చెందినవారి ప్రాభల్యం ఎక్కువగా ఉండేది. కాలక్రమేణా తెలంగాణ వారి ప్రాభల్యం పెరిగి ప్రస్తుతం కార్యవర్గంలో ఎక్కువ శాతం తెలంగాణ వారే ఉన్నారు. అయినా అన్ని కార్యక్రమాలకు ప్రాంతీయ భేదాలేవీ లేకుండా కలిసికట్టుగానే అందరూ పాల్గొంటున్నారు. తెలుగుతనాన్ని నిలుపుకునే ప్రయత్నంలో తలమునకలై ఉన్న ఆంధ్ర మహాసభను నిస్సందేహంగా ఒక గొప్ప సంస్థగా చెప్పుకోవడంలో అతిశయోక్తి ఏమీ లేదు.

❁❁❁

కవితా దర్పణం

## కృష్ణ తత్వం (మణిపూసలు)



**దోమల జనార్ధన్**
**97025 88946**



**శ్రీ కృష్ణుడు జగద్గురువు**
**జ్ఞానమొసగే బోధ గురువు**
**జగత్తుకే మార్గదర్శి**
**విశ్వానికి విశ్వగురువు**


**వ్యక్తి వికాసమునకు**
**విశ్వ నిర్మాణమునకు**
**గీతాజ్ఞానసారమునె**
**అందించె లోకమునకు**

**పరమాత్మ స్వరూపము**
**విశ్వానికి సాకారము**
**సర్వ శాస్త్రసారముగ**
**అందించు గీతా జ్ఞానము**

**అపరిమితమైనది సత్యము**
**అతులితమైనది జ్ఞానము**
**కృష్ణతత్వమంటేను**
**అఖండమైనానందము**

**జ్ఞాన సిరుల కురిపించియు**
**గీతామృతమును పంచియు**
**లోకానికి అందించెను**
**దైవ సంపదను పెంచియు**

**దైవ సంపత్తిని పెంచు**
**అసుర ప్రవృత్తిని తుంచు**
**ధర్మ క్షేత్రంలో నను**
**ధర్మాన్ని ఆచరించు..** ❁❁❁




# మాయమైపోయిన మిల్లులు
# ఛిద్రమైన జీవితాలు

ముంబై తెలుగోడికి దాదాపుగా అమెరికా దేశానికున్నంత చరిత్ర ఉంది. 1695లో తెలుగువారు ముంబైకి చేరుకున్నారనీ **'డిస్క్రిప్షన్ ఆఫ్ బాంబే'** అనే గ్రంథంలో పేర్కొనబడింది. 1889లో **బాపూరావ్ నాయక్** సంపాదకత్వంలో వెలువడ్డ **'ముంబయి చా వృత్తాంత్'** అనే గ్రంథంలో కూడా దాదాపు ఇదే కాలాన్ని ప్రామాణికంగా పేర్కొన్నారు.

1759 నుండి 1900 వరకు అంటే 141 సంవత్సరాల కాలంలో తెలంగాణలో అనావృష్టి మూలంగా 35 భయంకరమైన కరువు కాటకాలు ఏర్పడి సుమారు మూడు కోట్ల మంది చనిపోయారు. చేసేందుకు పనిలేక, ఉపాధి కరువై, సమాజంలోని అతిపేద, వెనకబడ్డ వర్గాలకు చెందిన వారు పొట్ట చేత బట్టుకొని వలసపక్షులుగా మారారు. మొదట్లో ముంబై చేరుకున్న తెలుగు వారు రోడ్లు, భవన నిర్మాణ రంగంలో కూలీలుగా మాత్రమే నిలదొక్కుకునేందుకు ప్రయత్నించారు

1850 ప్రాంతంలో చేనేత కార్మికులు ముంబై చేరుకున్నట్లు ఆధారాలు వున్నాయి. ముంబై చేరిన మొదటితరం తెలుగువారిలో **గొల్ల పెరక, విశ్వకర్మ, మంగలి, కోయరి, మాల, మాదిగ, బెస్త, చాకలి, వంజరి** లాంటి అత్యంత వెనక బడ్డ కులాలకు చెందిన వారున్నారనీ పలుగ్రంథాల్లో పేర్కొన్నారు.

1854లో **కవాస్‌జీ దావర్** అనే పార్సీ పారిశ్రామిక వేత్త తాడ్‌దేవ్ ప్రాంతంలో మొట్టమొదటి బట్టల మిల్లును ప్రారంభించిన తర్వాత ముంబైకి తెలుగు వారి వలసలు ఊపందుకున్నాయి.



**1865 వరకు ముంబైలో కేవలం 10 బట్టల మిల్లులు** మాత్రమే ఉండేవి. కానీ 1861లో అమెరికా అంతర్యుద్ధం వల్ల అక్కడ పత్తి ఉత్పాదనలు తగ్గిపోవడంతో ముంబై బట్టల మిల్లులకు డిమాండ్ ఏర్పడింది. దాంతో ముంబైలో వందలాది బట్టల మిల్లులు నిర్మించబడ్డాయి. **1915 నాటికి ముంబయిలో మిల్లుల సంఖ్య 138కి చేరింది.** లక్షలాది కార్మికులకు ఉపాధి కల్పించే మిల్లులు ఉండడంతో ముంబయిని **'మాంచెస్టర్ ఆఫ్ ది ఈస్ట్'** అని పిలిచేవారు. ముంబయి ఆర్థిక రాజధానిగా ఎదగడం వెనక మిల్లులే ప్రముఖ పాత్ర పోషించాయి. ముంబయి జనాబాలో దాదాపు **27 శాతం మిల్లు కార్మికులే** కాగా అందులో తెలుగువారి సంఖ్య గణనీయంగా ఉండేదని చరిత్ర చెబుతోంది.

మిల్లు కార్మికులైన తెలుగువారు మిల్లులకు సమీపంగా ఉండాలనుకోవడం వల్ల క్రమక్రమంగా తెలుగువారు **వర్లీ, పరేల్, లోయర్‌పరేల్, నాయ్‌గావ్, ఖేడ్‌గల్లీ** తదితర మిల్లు కేంద్రప్రాంతాలలో స్థిరపడ్డారు.

బట్టల మిల్లుల్లో పనిచేసే తెలుగువారిని మిల్లు యజమానులు, అధికారులు ఎంతో గౌరవంగా చూసేవారు. ముంబయిలో తెలుగు కేంద్రాలుగా పేరుపొందిన **వర్లీ, ఖేడ్‌గల్లీ, లోయర్‌పరేల్** ప్రాంతాల్లో ఉండే తెలుగువారిలో ఎక్కువ శాతం మిల్లు కార్మికులే.

తెలుగువారు మిల్లుల్లో పనిచేసే **కార్మికులుగానే** కాకుండా **మిల్లు భవనాలు నిర్మించే స్థాయికి** కూడా ఎదిగారు. ఇది తెలుగువారికి ఎంతో గర్వకారణమైన విషయంగా చెప్పుకోవచ్చు.

**చించ్‌పోక్లీ** ప్రాంతంలోని **న్యూగ్రేట్ ఈస్టర్న్ మిల్లు** భవనాన్ని నిర్మించింది తెలుగువాడైన **అల్కొండ ఉకాజీయే.. బట్టల మిల్లు నిర్మించిన తొలి తెలుగు కంట్రాక్టర్‌గా ఉకాజీ** పేరుపొందాడు.

మిల్లుల నిర్మాణం ఉధృతంగా సాగుతున్న దశలో కూలీ నుండి కంట్రాక్టర్ స్థాయికి ఎదిగిన **వెంకూ కాలేవార్** వివిధ చారిత్రాత్మక భవన నిర్మాణాల్లో పాలుపంచుకోవడమే కాక, **మొరార్జీ మిల్, ఎంప్రెస్, జేమ్స్ గ్రీవ్స్, జార్డన్, ఇంపీరియల్, నారాయన్‌జీ** మిల్లులన్నింటి నిర్మాణంలో కూడా తన వంతు



పాత్ర పోషించాడు.

అతి పేద **వంజరి** కుటుంబంలో జన్మించిన **రాజూ లామ్గే** కూలీ నుండి **కంట్రాక్టర్‌గా** ఎదిగాడు. ఇతడికి మిల్లు భవనాల నిర్మాతగా పేరుంది. **ప్రెసిడెన్సీ మిల్, జాదవ్‌జీ రాఘవ్‌జీ మిల్, మధురాదాస్ మిల్, ఫర్గ్యూసన్ మిల్, లక్ష్మిమిల్స్‌తో పాటు, షోలాపూర్ లోని లక్ష్మీ కాటన్ మిల్** కూడా ఇతడు నిర్మించినవే..

బట్టల మిల్లు భవనాల నిర్మాతలుగా, బట్టల మిల్లుల్లో నిష్ణాతులైన కార్మికులుగా తెలుగువారు ఒక వెలుగు వెలిగారు.

అయితే మిల్లుల సంఖ్య పెరగడంతో మార్కెట్‌లో పోటీ కూడా పెరిగింది. ఇతర ప్రాంతాల్లో కూడా మిల్లులు వెలవడంతో అక్కడి ఉత్పత్తులు కూడా ఇక్కడి మార్కెట్‌కే చేరడంతో కార్మికులపై ఒత్తిడి మొదలైంది. ఆంక్షలు పెరిగాయి. కార్మికుల్ని తొలగించే ప్రక్రియ ప్రారంభమైంది.

ఆ తర్వాత **18 జనవరి 1982లో దత్తా సామంత్** ఆధ్వర్యంలో జరిగిన **52 మిల్లులకు చెందిన దాదాపు 2 లక్షల మంది** కార్మికుల సమ్మె ముంబయిలో మిల్లుల మనుగడపై ప్రశ్నార్థక ముద్ర వేసింది. పులి మీద పుట్రలా **ప్రపంచీకరణ ప్రభావం, ఆర్థిక సరళీకృత విధానాల** వల్ల ముంబయిలో మిల్లులు ఒక్కొక్కటిగా మూతపడడం మొదలయ్యాయి. దీంతో కార్మికుల జీవితాలు ఆగమ్యగోచరంగా మారాయి.

**2006, డిసెంబర్ 12న అర్ధరాత్రి షిఫ్టుతో వర్లీలోని సెంచూరి మిల్లు** మూతపడడంతో ముంబయిలో వస్త్ర మిల్లుల చరిత్ర ముగిసిపోయింది. దిక్కుతోచని పరిస్థితుల్లో లక్షలాది కార్మికులు పోరుబాట పట్టారు.


అధికారిక యూనియన్ **ఆర్‌ఎమ్‌ఎస్ఎస్** తోక ముడవడం వల్ల కార్మికులు సొంతంగా ఒక **సంఘర్ష సమితిని** ఏర్పాటు చేసుకొని కోర్టును ఆశ్రయించారు.

కవితా దర్పణం

## యెల్ది సూక్తులు




**యెల్ది సుదర్శన్ పద్మశాలి**
**98924 11067**


**<u>నా</u> తర్వాత**
**ఇంతటి బాధ్యతలు మోసేదెవరని**
**అనుకుంటారు కొందరు..**
**కానీ,**
**పాడు ప్రపంచం..**
**పలకరిస్తే టైం లేదంటారనీ**
**తెలియదు వీరికి పాపం..!!**

------------------

**రక్షణ లేని ఆస్తులు పరుల పాలు**
**అదుపులేని కోరికలు అప్పుల పాలు**
**గుడ్డిగా తీసుకున్న నిర్ణయాలు**
**గంగపాలు..**
**బలహీనుల్ని భయపెట్టి**
**ఆటలాడించేవారుంటారు..**
**తస్మాత్ జాగ్రత్త..!!**

-----------------

**కోరుకుంటే తప్ప ఎవరి స్వేచ్ఛలో**
**తల దూర్చకు..**
**ఎవరి జీవితం వారిది..**
**ఎదుటి వారి స్వేచ్ఛను గౌరవించు**
**నీ జీవితం బాగుంటుంది..**
**నీ స్వేచ్ఛ నీకు మిగులుతుంది..!**

--------------------

**మంచిని పంచుతూ**
**ప్రశాంతంగా జీవించు..**
**మోసపోయిన వాడు మరిచిపోతాడు**
**కానీ,**
**మోసం చేసినవాడు భయంతో**
**మనశ్శాంతిని కోల్పోతాడు..**

-

❀❀❀

దాంతో సుప్రీం కోర్టు మిల్లు యజమానులకు మిల్లు స్థలాల్ని అమ్ముకునే అనుమతి ఇస్తూ ముందుగా కార్మికులకు న్యాయ పరంగా రావాల్సిన చెల్లింపులు పూర్తిచేయాలనీ, 30 శాతం భూమిని కార్మికుల ఇళ్ళ నిర్మాణానికి కెటాయించాలని అదేశించింది.

చెల్లింపుల విషయంలో ఉదారంగా వ్యవహరించిన మిల్లు యజమానులు ఇళ్ళ విషయం వచ్చే వరకు మాత్రం నిర్లక్ష్యం చూపుతున్నారు. కార్మికులకు కెటాయించిన స్థలాలు కాకుండా మిగిలిన మిల్లు భూముల్లో శరవేగంగా ఆకాశాన్నంటే కార్పోరేట్ భవనాలు నిర్మితమవుతున్నాయి.

లక్షల సంఖ్యలో మిల్లు కార్మికులకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాల్సి ఉండగా కంటి తుడుపు చర్యగా వందల సంఖ్యలో ఇళ్ళు నిర్మించి ఇస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగాలు పోగొట్టుకున్న కార్మికులు బతుకు బరువై ఉన్న ఆస్తుల్ని, ఆలి మెడలోని మంగళ సూత్రాల్ని అమ్మి రోజులు లాగుతున్నారు. ఒకప్పుడు మిల్లు కార్మికులుగా హుందాగా బతికినవాళ్లు ఇప్పుడు **వాచ్‌మెన్‌లుగా, చిల్లర కొట్టు** కార్మికులుగా రోజులు వెల్లదీస్తున్నారు.

వందలాది తెలుగు కార్మికులు ముంబైలో పూలమ్మిన చోట కట్టెలు అమ్మలేక దశాబ్దాల పాటు ముంబైలో బతికి, చివరి రోజుల్లో ఇక్కడ ఉండలేక తిరిగి తమ సొంతూర్లకు వెళ్ళిపోయారు. ఎందరో **వర్లీ, ఖేడ్‌గల్లీల్లోని** కార్మికులు తమ గదుల్ని అమ్ముకొని గ్రామాలకు తరిలిపోయారు. మరెందరో ఆత్మహత్యల పాలయ్యారు.

నాయకులకు ఎన్నికలప్పుడే ఈ కార్మికులు గుర్తుకొస్తారు. ఈ పరిస్థితి ఎప్పుడు మారుతుందో, కార్మికులకు ఇళ్ళు ఎప్పుడు లభిస్తాయో వేచి చూడాల్సిందే...! ❁❁❁




కవితా దర్పణం

# ప్రవర్తనం





పొన్నూరి భారతలక్ష్మి
93200 36339

సమాజంలో వచ్చాయెన్నో మార్పులు
పాటించడం లేదు ఆనాటి విలువలు
తాము చేసిందే సరైందని అనుకుంటారు
తమ ప్రగతే ప్రధానమని భావిస్తారు..

తన భార్యాబిడ్డల వరకే గిరిగీసుకుంటున్నారు
తనకు మేలు జరిగితే చాలనుకుంటున్నారు
మోసం చేసైనా గెలవాలనుకుంటున్నారు
ఎవరితో ఏం పనని మిడిసిపడుతున్నారు

మానవతను మంట గలిపి
మేలు చేసిన వారిని మరిచి
తిన్నింటి వాసాలు లెక్కపెట్టే
సమాజాన్ని సాకారం చేస్తున్నారు..

ఎత్తుకు ఎదుగుతున్నారు కానీ,
ఇరుకులోనే ఉంటున్నారు..
మనసు విశాలతను మరిచిపోతున్నారు
మితి మీరిన స్వేచ్ఛతో
అవినీతిని పెంచుతున్నారు..

ఎక్కడ చూసినా హింసాకాండలు
దౌర్జన్యాలు.. దురాక్రమణలు
అట్టుడుకుతున్న నేటి సమాజంలో
మనిషి అల్లాడుతున్నాడు...

ఎన్ని చదువులు చదివినా
ఎన్ని చట్టాలు చేపట్టినా
సమాజంలో మనిషి ప్రవర్తన మారనంత వరకు
రాదు ఉన్నతి పోదు అవినీతి..! ❁❁❁

# విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచన

ఆంధ్ర మహాసభ విద్యా, వైద్య రంగాల్లో విశేష సేవలందిస్తున్న విషయం మీ అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించడం ఒక ఆనవాయితీగా వస్తోంది.

కరోనా కాలంలో ఈ కార్యక్రమం చేయలేకపోయినప్పటికీ మళ్ళీ సరికొత్తగా ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, ఆనాడు 'ఉత్తమ విద్యార్థుల సన్మాన సభ' నిర్వహించాలనుకుంటున్నాం.

10వ, 12వ, తరగతుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు తమ మార్క్ షీట్లను ఆంధ్ర మహాసభ కార్యాలయంలో అందచేయాలని మనవి చేస్తున్నాం.

## మార్క్ షీట్లు అందచేసేందుకు చివరి రోజు

## 30 సెప్టెంబర్, 2022

**పదవ తరగతి : 75 శాతం మార్కులు సాధించినవారు**

**పన్నెండవ తరగతి : 70 శాతం మార్కులు సాధించినవారు**

ఎంపికైన విద్యార్థులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసే కార్యక్రమానికి స్వయంగా వచ్చి సన్మానాన్ని అందుకోవాల్సి ఉంటుంది.

కేవలం తెలుగు విద్యార్థులు మాత్రమే అర్హులు.

ఆంధ్ర మహాసభ జీవిత సభ్యులు కానివారు కూడా అర్హులే..!

- ఆంధ్ర మహాసభ కార్యవర్గం


## సభ్యులకు కొన్ని సూచనలు

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గానీ మారితే మాకు వెంటనే రాసి పంపండి.
- దర్పణంలో ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు, విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు, విశ్లేషణలు, సమీక్షలు రాసి పంపండి. ప్రచురణకు అర్హమైన వాటిని అవసరం వస్తే తగిన మార్పులు చేసి ప్రచురిస్తాం.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యలాంటి రంగాల్లో ఏవైనా అవార్డులు, రివార్డులు పొందినట్లయితే మాకు తెలియరాయండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి.
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.
- సభ్యులకు చెందిన పెళ్ళిరోజులు, పుట్టిన రోజుల గురించి ముందస్తుగా మాకు తెలియచేస్తే ఉచితంగా ప్రచురిస్తాం.
- సభ్యుల కుటుంబాలకు చెందిన సంతాప వార్తలు కూడా ప్రచురిస్తాం.
- న్యాయసంబంధిత వాదోపవాదాలన్నీ ముంబై న్యాయాలయాల వరకే పరిమితం.

**ఈ దర్పణం పత్రిక ఆంధ్రమహాసభ సభ్యుల మనోదర్పణానికి దర్పణం కావాలన్నదే మా ఆకాంక్ష, ఆశయం.**

**కథ**

# డబ్బావాలా






తురగా జయశ్యామల
98200 03133

అక్టోబర్ నెల.

ఉదయం పది గంటల ప్రాంతం. ఎండ అప్పటికే కుర కుర మండి పోతోంది.

బొంబాయిలో అక్టోబర్ నెలలో ఎండలు విపరీతంగా ఉంటాయి. అందుకే, అక్టోబర్ నెలని రెండవ వేసవిగా పిలుస్తారక్కడ. తుకారం చేతులతో బండిని (హాథ్ గాడి) స్టేషన్ వైపుగా తీసుకువెళ్తున్నాడు. ఆ బండిలో చెక్కలతో నలుచదరంగా పెద్దదిగా చేసిన ట్రే ఒకటుంది. ఆ ట్రే నిండా డబ్బాలు.. భోజనం డబ్బాలు.. ఎక్కడెక్కడికో... ఏఏ ప్రదేశాలకో... ఏఏ ఆఫీసులకో... ఎవరెవరికో చేరవలసిన భోజనం డబ్బాలు యాభైకి తక్కువ గాకుండా ఉన్నాయి. వాటి మూతల మీద ఎరుపు, తెలుపు, నలుపు రంగులతో అంకెలు, గుర్తులు వున్నాయి. ఆ అంకెలను బట్టి, గుర్తులను బట్టి ఎవరికి చేరవలసిన డబ్బా వారికి చేరుతుంది.

ఈ డబ్బావాలాలందరూ రత్నగిరికి చెందిన మహారాష్ట్రులు. మరాఠీ మాట్లాడతారు. వాళ్ళకవే జీవనోపాధి. ఒక్కొక్క ఏరియాకి ఒక్కో డబ్బావాలా వుంటాడు. ఒక్కొక్క చోట అవి తీసుకువెళ్ళే ప్రదేశాలను బట్టి కూడా ఉంటారు.

ఒకే డబ్బావాలా అన్ని యిళ్ళ నుండి తీసుకు వెళ్ళరు. తను అంగీకరించిన ఇంటి నుంచి డబ్బా తీసుకుంటాడు. అలా ఏ యాభయి డబ్బాలో, అరవై డబ్బాలో చేరదీసుకుని చేతులతో తీసుకువెళ్ళి తోపుడు బండితో నియమిత కాలంతో దగ్గరగా వున్న స్టేషన్‌కి చేరవేస్తాడు. అంతవరకు అతని పని. అవి చేరవలసిన చోటికి చేరగానే ఏరి యాలను బట్టి డబ్బాల మీద అంకెలు, గుర్తులను బట్టి డబ్బాలు తీసుకు వెళ్ళవలసిన వ్యక్తి డబ్బాలు ఎక్కువగా ఉంటే తోపుడు బండి మీద, లేకుంటే పెద్ద చెక్క ట్రేలో నెత్తిమీద, లేకుంటే సైకిళ్ళకు కట్టుకుని అయా ఆఫీసులకు, ఆయా వ్యక్తులకు అందచేస్తారు.

ఇదే టైపులో వాళ్ళ భోజనాలు కాగానే తిరిగి ఖాళీ డబ్బాలు అంచెలు వారీగా తిరిగి ఇళ్ళకు చేరుస్తారు. వివిధ ప్రదేశాల నుంచి వచ్చిపోయే లోకల్ ట్రైనుల్లో డబ్బాలు అందుకోవడం, అందివ్వడంలోనే రోజు గడిచిపోతుంది.

తుకారాం అలాంటి డబ్బావాలానే. అతను వర్లీ ఏరియాలో కొన్ని ఇళ్ళనుంచి డబ్బాలు కూడతీసుకుని తోపుడు బండి మీద దాదర్ స్టేషన్‌కి చేరవేయడం, ఇక్కడ ఖాళీ అయిన డబ్బాలను సాయంత్రం దాదర్ స్టేషన్‌కి చేర్చడం, ఉదయం దాదర్ స్టేషన్‌లో అందించిన డబ్బాలను తీసుకుని ఎవరిళ్ళకు వాటిని చేర్చడం అతని పని.

తుకారాంకిప్పుడు వయసు యాభై దాటింది. అతను ఈ వృత్తిలో పాతికేళ్ళుగా శ్రమిస్తున్నాడు. ఈ వృత్తి తరతరాలుగా చేస్తున్న వాళ్ళు కూడా ఉన్నారు. వయసుని బట్టిగాక, మామూలుగా చూడడానికి

అందరు డబ్బావాలాలు ఒక్కలాగానే కనిపిస్తారు. నిక్కరు, షర్ట్, నెత్తిమీద తెల్లని టోపి...

తుకారాం వయసులో ఉండగా చాలా ఉత్సాహంగా, సంతోషంగా చేసేవాడాపని. డబ్బాలు కలెక్ట్ చేసుకోవడంలో, స్టేషన్‌కి చేరవేయడంలో అమితోత్సాహంగా పనిచేసేవాడు. ఇటీవల వయసు వచ్చి ఆ ఉత్సాహం తగ్గింది. ఆ ఓపిక తగ్గింది. అయినా జీవనోపాధికి వృత్తి చెయ్యక తప్పడం లేదు. అతనికి వయసు కారణంగా చూపుకూడా సరిగా ఆనడం లేదు.

తుకారాంకి నలుగురు పిల్లలు. ముగ్గురు ఆడపిల్లలు.. ఒక మగ పిల్లాడు. ఆడపిల్లల కంటే మగపిల్లాడు చిన్నవాడు. పెద్ద పిల్లకు ఎలానో పెళ్ళి చేశాడు. అతని భార్య తారాబాయి రెండు మూడిళ్ళలో పనికి కుదిరింది.

తుకారాం సంపాదన గాని, తారాబాయి సంపాదన గాని, నెలపొడుగునా సరిపోదు వారికి. నెలలో చివరి రోజులు కటకటగానే వుంటుంది వారికి. తుకారాంకి ఒక్కొక్క డబ్బాకి నెలకి ఇంతని వస్తుంది. అంతా నెల 3, 4 తారీఖులలోనే వస్తుంది. పగలంతా తిరిగి తిరిగి అలసిపోయిన తుకారాంకి చీకటి పడగానే ఓ చుక్క వేయకుంటే గాని నిద్ర పట్టదు. తుకారాంకి వున్న వ్యసనమల్లా అదొక్కటే. ఒక్కోసారి దాని కారణంగానే ఇంట్లో కటకట అయిపోతుంది. తారాబాయికి, తుకారాంకి ఒక్కోసారి ఆ విషయంలోనే వాదన వస్తుంది తప్ప ఇతరత్రా మరే గొడవలు లేకుండా వాళ్ళ సంసారం తాపీగానే గడచిపోతుంది.


## దర్పణంలో ప్రకటన రేట్లు

**కవర్ పేజీలు- రంగుల్లో**

**బ్యాక్ పేజీ : రూ॥లు 5000/-**
**రెండవ, మూడవ పేజీలు : రూ॥లు 4000/-**

**లోపలి పేజీల్లో..**

**ఫుల్ పేజీ (బ్లాక్ అండ్ వైట్) : రూ॥లు 2500/-**
**హాఫ్ పేజీ (బ్లాక్ అండ్ వైట్) : రూ॥లు 1500/-**

**సూచన**

**- జీవిత సభ్యులకు 10% డిస్కౌంట్**
**- ఒకేసారి అరునెలలు అంతకంటే ఎక్కువ నెలలు ఇచ్చినట్లయితే అధనంగా మరో 10% డిస్కౌంట్ ఇవ్వబడును.**

**మొత్తం పేమెంట్ ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది**


ఆ రోజు మామూలుగా ఉదయం ఎనిమిది గంటలకే బయల్దేరాడు తుకారాం. అయితే, రోజులా అతను ఆ ఉదయం రొట్టెలేమీ తినలేదు. రొట్టెలు చేయడానికి కూడా యింట్లో పిండి లేదని తారాబాయి చెప్పింది. ఆరోజు పొయ్యిలో పిల్లి లేవలేదు. నెల చివర. చేతిలో చిల్లికానీ కూడా లేదు. బయల్దేరే ముందు కడుపు నిండా మంచి నీళ్ళు తాగి బయల్దేరాడు.

అన్ని డబ్బాలు కూడా తీసుకునే సరికి పది గంటలయింది. అప్పటికే ఎండ కరకరలాడుతోంది. ఎండతో బాటు కడుపులో కూడా చురచురమంటోంది ఆకలి. తుకారాం డబ్బాలన్నీ బండిలో సర్దుకొని మెల్లగా స్టేషన్ వైపుకి తీసుకు పోతున్నాడు రోడ్డు పక్కగా. అసలే వృద్ధాప్యం మీద పడింది. అందులో ఆ రోజు తిండి లేదు. నీరసంగా అన్పించసాగింది. ఎండ మండి పోతూంది. శరీరమంతా చెమటతో తడిసి పోతూంది. ముఖం మీద చెమట దారలుగా కారసాగింది. అర చేతుల్లో చెమట పట్టి బండి మీద చేతులు జారిపోతున్నాయి. పదకొండు గంటల లోపు డబ్బాలు స్టేషన్‌కి చేరాలి. మరల అక్కడ నుంచి డబ్బాలు ఇక్కడ ఆఫీసులకు ఒంటిగంట లోపల తేవాలి. మందంగా తోస్తున్న తుకారాం కొంచెం వేగం హెచ్చించాడు. అనుకున్న ప్రకారం నియమిత కాలంలో డబ్బాలు స్టేషన్‌కి చేరవేశాడు. ట్రైన్‌లో దిగిన డబ్బాలు తీసుకొని మరల తిరుగు ముఖం పట్టాడు. అప్పటికి పన్నెండు గంటలవుతుంది. తుకారాం బండిని మెల్లగా తోసుకువస్తున్నాడు.

ఈ వయసులో ఏదో ఒకటి తింటేనే గాని, తుకారాం ఏ పనీ చెయ్యలేడు. అందుకే తాను పిల్లలూ తిన్నా తినక పోయినా ఉన్నదేదో తుకారాంకి పెట్టి పంపేది తారాబాయి. కానీ, ఈ రోజు అసలేమీ లేకపోయింది. తుకారాం తోసుకు వెడుతున్న బండి మీద ట్రేలో నలభయికి తక్కువ గాకుండా వున్నాయి డబ్బాలు.

అవన్నీ చూస్తూంటే తుకారాం మనసులో ఒక్క క్షణం ఏదో ఆలోచన మెదిలింది. ఆ డబ్బాలలో ఇల్లాళ్ళు భర్తల కోసం, బిడ్డల కోసం వివిధ రకాల వంటలు చేసి పంపిస్తారు. అందులో కూరలు, రొట్టెలు, అన్నం, పప్పు, దోసెలు, ఇడ్లీలు, స్వీట్స్, పళ్ళు... అలా రకరకాలుగా వంటకాలెన్నో వుంటాయి. ఒక్కొక్క డబ్బాలోంచి, ఒక్కొక్క ముద్ద తీసుకున్నా తన కడుపు నిండిపోతుంది. ఎవరు చూడ వచ్చారు...? అనుకున్నాడు ఒక్కక్షణం.

కానీ, వెంటనే వివేకం వెన్ను తట్టింది. ఇటువంటి పరిస్థితి ఎన్నిసార్లో తటస్థపడింది తుకారాంకి. కానీ, ఎప్పుడూ అలా హీనమైన పని చెయ్యలేదు.

ఈ వృత్తిలోనయినా నీతి, అవినీతి అనేవి

వుంటాయి. ఈ డబ్బావాలాల్లో కొంత మంది అలా డబ్బాల్లో భోజనం తీసుక వెళ్తూండడం కూడా పరిపాటే. ఒక్కోసారి పూర్తిగా డబ్బాలోని భోజనమంతా ఖాళీ చేసి ఖాళీ డబ్బా ఇంటికి తెచ్చివ్వడం కూడా కద్దు. సాయంత్రం ఆ ఇంటి యజమాని ఇంటికి వచ్చి, 'డబ్బా పంపలేదేం..?' అని భార్యనడిగితే ఆ ఇల్లాలు తెల్లమొహం వెయ్యడం కూడా పరిపాటే..!

తుకారాంకి ఆ ఆలోచనయితే వచ్చింది గానీ అలా చెయ్యలేకపోయాడు. అలా ఒకరి భోజనం దొంగలించడం అంత అన్యాయం మరోటి లేదనుకున్నాడు. ఏమైంది..? ఓ రోజు పస్తుంటే ఏమయింది.? అనుకున్నాడు.

'ఇన్ని డబ్బాల్లో ఇంతమందికి భోజనం తీసుకు వెళ్తున్న తనకు మాత్రం భోజనం లేదు...' అన్న ఆలోచన వచ్చేసరికి నవ్వు వచ్చింది తుకారాంకి.

ఒక్కోసారి సమయం వుంటే పడుకుంటాడు ఏ పక్కగానో ముడుచుకుని. ఎవరినడిగినా అతనికి డబ్బులు ఇస్తారు అడ్వాన్స్‌గా. కానీ అది తుకారాం పద్ధతి కాదు. నెలకానిదే జీతం కూడా అడగడు ఎవరినీ.

తర్వాత కొద్ది సమయంలోనే ఖాళీ డబ్బాలను తీసుకుని, స్టేషన్ వైపుకి సాగిపోయాడు. తిరిగి ఖాళీ డబ్బాలు బండిలో ట్రేనిండా నింపుకుని సాయంత్రం అయిదు గంటలకంతా ఎవరి డబ్బాను వారింటికి చేర్చాడు.

అప్పటికీ పూర్తిగా నిస్సత్తువ ఆవహించింది తుకారాంని.

అయినా భార్య తన కోసం ఏదో ఒకటి తినడానికి చేసి వుంటుందనుకుంటున్న ఆశతో ఇంటి వైపు సాగిపోయాడు తుకారాం. ఆ డబ్బావాలా..! ❀❀❀




కవితా దర్పణం



## ఆట వెలది పద్యాలు

మంగిపూడి రాధిక
90294 09696



**భా**రతాది కథలు బ్రతుకురీతి తెలుపు
జనుల నడత మార్చు సవ్యపు దిశ
నార్షభూమి పుట్టనందరి భాగ్యమౌ
భారతీయతత్త్వ పథము ఘనము

**రా**మచరిత నేర్పు రాచవిధులనెల్ల
తానె నడచి జూసె ధర్మపథము
వేదమూర్తి రాముడాదర్శపురుషుడౌ
భారతీయ తత్త్వ పథము ఘనము

**భా**గవతము నేర్ప భక్తిసారమునంత
సృష్టియెల్ల దెలుపు కృష్ణలీల
దరికి జేరి కొలువ దైవమే సఖుడౌను
భారతీయతత్త్వ పతము ఘనము

**క**థలు కావవి, కనగ కమనీయ కావ్యముల్
మంచి చెడుల సామ్యమెంచి చూపు
ముక్తిమార్గము తెలుపు నిగూఢ భావముల్
భారతీయతత్త్వ పథము ఘనము

❀❀❀

దర్పణం పత్రిక కోసం రచనలు పంపండి..!
రచయితలుగా ఎదగండి..!!

సంస్మరణ



# ఒక దార్శనికుడు ద్యావరిశెట్టి వేంకటేశ్వర్

ముంబైలో తెలుగు సాహిత్యాన్ని, సామాజిక రూపు రేఖల్ని ఒక మలుపు తిప్పిన దార్శనికుడు. 23 ఆగస్ట్,1932లో ఒక నిరుపేద పద్మశాలి కుటుంబంలో జన్మించారు. బాల్యమంతా కష్టాల మయమే.. ఎనిమిదేండ్ల వయసులోనే చదువుకు దూరమయ్యారు. ఆ తర్వాత మరో ఎనిమిది సంవత్సరాల వరకు రోజంతా బీడీలు చుట్టి రాత్రంతా ఇంగ్లీష్ చదువులు చదివేవారు. ఓ రెండు సంవత్సరాలు రాత్రి పాఠశాలలో తెలుగు నేర్చుకున్నారు.

వివేకా గ్రంథాయ సంస్థాపక సభ్యుల్లో ఒకరైన వెంకటేశ్వర్‌గారికి తెలుగు భాషాభిమానం ఎక్కువ. 23 ఏండ్ల వయసులోనే ఆంధ్ర సారస్వత పరిషద్‌కు సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

ముంబైలో ఏ మాత్రం సాహితీగంధం సోకని కుటుంబంలో పుట్టి పెరిగిన వేంకటేశ్వర్‌గారు పట్టుబట్టి తెలుగు నేర్చుకొని 1952లోనే చందోబద్ధంగా 'శ్రీ వేంకటేశ శతకం' పేరుతో కావ్య రచన చేశారు. 1954లో 'అక్షరమాల' పేరుతో రెండవ కావ్య రచన చేశారు. ఆధునిక ముంబై చరిత్రలో ద్యావరిశెట్టి వేంకటేశ్వర్‌గారిని 'ఆది కవి' గా పేర్కొనడం అతిశయోక్తి కాదని చెప్పొచ్చు..

నిజజీవితంలో పోరాటం చేస్తూనే, మరో వైపు సామాజిక రంగంలో తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. మరోవైపు ఎన్నో వ్యాపారాలు చేసి చివరికి ప్రభాత్ ఇంజనీరింగ్ వర్క్స్ పేరుతో ఒక పరిశ్రమను స్థాపించి పారిశ్రామికవేత్తగా ఎదిగారు. ఆ తర్వాత మరెన్నో పుస్తకాలు, జీవిత చరిత్ర రాసుకున్నారు. సమాజాభివృద్ధికి ఎంతో సహాయపడ్డారు. పలు విదేశాల పర్యటన చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు.

ఈ రోజు సాహిత్యంలో అంతో ఇంతో స్థానం సంపాదించుకున్న ముంబై తెలంగాణ రచయితలకు ఆయనే ఆద్యుడు. మొదటి నుండి గొప్పగా ఆలోచించడం, గొప్ప పనులు చేపట్టడం, గొప్పవారితో సాంగత్యం పెంచుకోవడం ఆయనలోని విశాలతత్వానికి నిదర్శనం. ఆంధ్ర మహాసభకు స్థలాన్ని కేటాయించిన సోమంచి యజ్ఞన్నశాస్త్రి ఆయనకు అనుంగు మిత్రుడు,

ఆ కాలంలోనే ఎందరెందరో సాహితీ శిఖరాల్ని ముంబైకి రప్పించి సమావేశాలు జరిపేవారు. ఆచార్య గోపి లాంటివారికి ఆయన ఇల్లే వసతి గృహం. మరోవైపు పారిశ్రామికవేత్తగా ఎదుగుతూ 'మిలన్ ఎలెక్ట్రోప్లేటింగ్ వర్క్స్' ను ప్రారంభించారు. సాందీపని రాత్రి విద్యాలయానికి సంస్థాపక చైర్మెన్‌గా వ్యవహరించారు. ఓం పద్మశాలి సేవా సంఘానికి ట్రస్టీగా చేశారు.

ముంబై వలస జీవితాల్ని క్షుణ్ణంగా పరిశీలించిన వేంకటేశ్వర్‌గారు, ఆ జీవితాలను అక్షరీకరించారు. అందులోనిదే ఈ కథ. ఈ చిన్న కథలో ఎన్నో సంగతులున్నాయి. నేటి తరం తప్పనిసరిగా చదవాల్సిన కథ ఇది. ముంబైలోనే పుట్టి, పెరిగి, పిల్లల్ని పెద్ద చేసి, వృద్ధాప్యంలో, విధిలేక స్వగ్రామానికి వెళ్ళిన ఒక సగటు జీవి కథ ఇది. ఊళ్ళో ఉన్నా ముంబైలో ఉన్నట్టు భ్రమపడే ఒక వ్యక్తి ఆవేదన ఇది.

బెంజామిన్ ఫ్రాంక్లిన్ అన్నట్లుగా 'చదవాల్సినంత గొప్పగా ఏదైనా రాయాలి లేదా రాయాల్సినంత గొప్పగా ఏదైనా చేయాలి..'.. ఈ సూక్తిలోని రెండు అంశాలు వేంకటేశ్వర్‌గారికి సరిపోతాయి. ఆయన చదవాల్సినంత గొప్పగా రాశారు.. రాయాల్సినంత గొప్పగా ఎన్నో చేశారు..

తనదనుకున్నది తనకు దూరమైతే ఒక మనిషి ఎలా విలవిల్లాడుతాడో వివరంగా చెప్పే వ్యథాభరిత చరిత్ర ఇది. ఈ కథ నీదీ, నాదీ, మనందరిదీనూ..! ఒకసారి చదవండి..! ఆలోచించండి..! చరిత్ర సృష్టించిన ద్యావరిశెట్టి వేంకటేశ్వర్‌గారిని నేటి తరం ఎందుకు విస్మరిస్తుందో గమనించండి. ఆయనను ఒకసారి స్మరించుకొండి..!!

– రండి..! ఇప్పుడు కథలోకి వెళ్దాం..

**తప్పక చదవాల్సిన కథ**

**ముంబై మిల్లు కార్మికులంటే.. గాయపడ్డ ఇందధ్రనుస్సులు.. వారుండే దస్‌బైదస్ రూమ్‌లు క్షతగాతుల్ర శిబిరాలు. జీవితాంతం మిల్లుల్లో పనిచేసి, పిల్లల్ని సాదుకొని, వృద్ధాప్యంలో ఆ యింట్లో చోటు చాలక పోవడంతో తప్పని సరిగా, స్వగ్రామానికి తిరోగమనం చేయక తప్పడం లేదు. కానీ, జీవితాంతం రణగొణధ్వనుల మధ్య ఉంటూ, నిశ్శబ్దాలకు తపించిన ఆ బతుకులు, అకస్మాత్తుగా పల్లెల్లోని చల్లదనాన్ని, కమ్మదనాన్ని జీర్ణించుకోలేకపోతాయి.. సొంతూరే పరాయిలా అనిపిస్తుంది. ఇక్కడి జీవనశైలి ఆచరణసాధ్యంగా వుండదు. నిత్యం పోరాటమే..! ఆ వ్యథే.. ఈ కథ..!**

# పొగొట్టుకున్న.. 'నిన్న'

**- ద్యావరిశెట్టి వెంకటేశ్వర్**

మంచం మీద కూర్చున్న శంకరయ్య దగ్గరికి వచ్చిన పరందామయ్య,

'శంకరయ్య! ఎలాగున్నావు..? నన్ను గుర్తుపట్ట గలవా?' అని మంచంకెదురుగా వున్న కుర్చీలో కూర్చుండి పలు కరించాడు. శంకరయ్యకు ఇప్పుడు తొంబదేండ్లు. దృష్టిబాగానే వుంది. చెవులకు శబ్దాలు వినబడుతాయి. నోటి నుండి మాటలు వెలువడుతాయి. కానీ శరీరములోని అవయవాల పట్టుదప్పింది. శరీరములోని అవయవాలను ఆజ్ఞాపించే మెదడు పనిచేయ డము లేదు. కాలకృత్యాలు యెప్పుడు యెక్కడ విసర్జించవల యునో తెలియని స్థితిలో వున్నాడు. వచ్చిన వారితో సమయ సందర్భాలు లేకుండా మాట్లాడుతాడు. అందువలన పరం దామయ్య అడిగిన ప్రశ్నకు వెంటనే సమాధానమివ్వనందున కొంతసేపాగి..,

**'నేను ముంబాయిలోని ప్రభాదేవియందుంటాను. సెంచూరీ మిల్లులో పని చేస్తానని'** తన పరిచయం చేసుకున్నాడు. అప్పుడు శంకరయ్య..

**'ముంబాయిలో వుంటానని చెప్పితివి. అక్కడ ప్రభాదేవిలో వున్న పరందామయ్య బాగున్నాడా..'** అని పరందామయ్యగారినే ప్రశ్నించాడు.



ఈ ప్రశ్న తన గురించి తననే అడిగినందుకు ఆశ్చర్య పడి, పార్వతి దిక్కు చూశాడు. పార్వతి శంకరయ్య భార్య. ఆమె పరందామయ్య గారిని చూస్తూ..

**'అన్నా! ఈయనకు మతిభ్రమించింది. యెవరిని గుర్తు పట్టరు. అన్నం తిన్న సంగతి మరచిపోతారు. అన్నము తిని చేతులు కడుక్కొని నాకు చాలా ఆకలి వేస్తుంది. తొందరగా అన్నము పెట్టుమని అడుగుతారు.కలలో కూడా మద్యపానము చేయని వారు ఇవ్వాల కల్లు తాగేది వుంది ఒక్కసీసా తీసుకు రమ్మని అంటారు. జీవితమంతా జీవహింస చేయకుండా అహింసా మార్గముతో అన్నం, పప్పు, కూరగాయలు తిని జీవిం చిన వాడు ఇవ్వాళ్ళ కోడి కోసి కోడికూర వంటచేసి పెట్టుమని కల్లుకు బదులు లెమన్ బాటిల్ తెప్పించి ఇస్తాను. కోడి కూరకు బదులు సోయాబీన్ ముక్కల కూర వంటచేసి పెట్టుచున్నాను. యేమి చేయాలో తోచడం లేదు. ఇప్పుడు మంచము మీద కూర్చున్నాడు కానీ అకస్మాత్తుగా లేచి నిలబడి..**

**'నేను ముంబాయి వెళ్ళుచున్నాను. మీరింకా యెందుకు వెళ్లలేరు.. ఇంకా ఆలస్యము చేస్తే ట్రేన్ వెళ్ళిపో తుంది.. తొందరగా వెళ్ళండి' అని అంటాడు.**

**ఇవి పిచ్చిలక్షణాలా అని డాక్టర్‌ను అడిగితే.. 'పిచ్చి లక్షణాలు కావు.. మతిభ్రమ లక్షణాలని చెప్పుచున్నారు. అదెట్లని అడిగితే, శంక రయ్య శరీరమిక్కడ వున్నది. మనసు మాత్రము ముంబాయిలో వున్నది. యెట్లనగా తెలిసి తెలియని వయసులో ఆయన అమ్మతో ముంబాయి వెళ్ళాడు. అక్కడే పెరిగి పెద్దగయ్యాడు. భార్యాపిల్లలను పోషిస్తూ దాదాపు ఏనబై అయిదేండ్లు అక్కడే జీవించాడు.అందువలన ఆయన స్మృతిలో ముంబాయి విషయాలు మెదడులోని ఒక పొరలో దాగి వున్నవి బయటకు వస్తున్నవి. దీనిని మతిభ్రమించిందని అంటారట. మేము యెంతో కష్టపడి పిల్లలను పెంచి పెండ్లీలు చేసి నలుగురికి నాలుగు రూములు పంచి ఇచ్చితిమి. చేతగాని సమయములో ఏ కుమారుని వద్దనైనా వుండవచ్చునని మాకోసమేమీ వుంచుకొన కుండా అన్నిసమానముగా పంచి ఇచ్చితిమి.**

ఇప్పుడు వారందరికి పిల్లలు అయినారు. యెవరి దగ్గర వుండ డానికి స్థలము లేదని ఈ గ్రామమునకు పంపించారు. ఇక్కడ వున్నన్ని రోజులు నలుగురు కలిసి నెలకు నాలుగు వేల రూపాయలు పంపుతామని చెప్పి ఇక్కడ వదిలి పెట్టి వెళ్ళిపో యారు. ఈ గ్రామములో మా అత్తమామలు నిర్మించిన పెంకు టిల్లులో వుంటున్నాము. ఈ ఇల్లు వూరి చివరిలో పొలాల ప్రక్కన వున్నది. అందువలన వచ్చిపోయేవారి సందడి వుండదు. చుట్టు ప్రక్కల ఇండ్లు లేవు. మాట్లాడించే వారు లేరు.

ఇంటి పనులు, వంటపనులు చేయించుకోవడానికి పనివారు దొరుకరు. గ్రామాల్లో పనులు లేవని ఉపవాసాలుంటు న్నారని చెపుతారు. కానీ ఈ గ్రామములో పైసలిచ్చినా పనులు చేయడానికి ముందుకు రారు. పనులు లేక పస్తులుంటామం టారు కానీ ఇంటి పనులు చేయరు. ఇంటి పనులకు ముంబాయి లో బోలెడు మంది దొరుకుతారు. వంటచేయుటకు, బోళ్ళు తోముడుకు, బట్టలు వుతుకుడుకు, ఇల్లు ఊడ్చుటకే కాక మార్కెటు నుండి వస్తువులు కూడా తెచ్చి యిచ్చేందుకు మను షులు దొరుకుతారు.

అకస్మాత్తుగా ఆరోగ్యము చెడిపోయితే ముంబైలో వున్న చాళ్ళల్లలో ఇరుగుపొరుగు వారు డాక్టర్లను ఇంటికి తీసుకు వస్తారు. యెక్కువ ఆరోగ్యము చెడిపోతే టేక్సీల్లో వేసుకొని అసు పత్రులకు తీసుకుపోతారు. యెంతయినా ముంబాయి ముంబాయే! అన్ని విధాల సౌకర్యాలున్నా ముంబై నుండి అన్నిటికి కష్టాలు పడే పల్లెటూరికి పంపించి చేతులు దులుపు కున్నారు. దినములో, రాత్రిలో యెప్పుడు పడితే అప్పుడు కరంటు తీసేస్తారు. నల్లలున్నట్లే కానీ ఒక గంట కూడా నీళ్ళు రావు.నీళ్ళకు కష్టమవుతుందని మా పిల్లలు ఇక్కడికి వచ్చి నప్పుడు బోరు వేయించారు. కరెంటు లోటు వలన బోరు ఉప యోగపడడము లేదు.

యెప్పుడైన రోగమువస్తే ఆస్పత్రులకు వెళ్ళడానికి టేక్సీ లు లేవు. ఆస్పత్రులు లేవు. ఇక్కడ వుండి ఇన్ని కష్టాలు పడే దాని కంటే మమ్ములను ఆ దేవుడు యెంత తొందరగా తీసుకు వెళ్ళితే అంత తొందరగా కష్టాలు తప్పుతాయని ప్రార్థిస్తున్నాము' అంటూ పార్వతి కన్నీరు కార్చింది.

వారి కష్టాలను, దీనావస్థను చూచి, పరందామయ్య మనస్సు చలించింది. ఇది ఒక్క శంకరయ్య కథ మాత్రమే కాదు. వేలాది ముంబై మిల్లు కార్మికుల దీనావస్థకు ఇది ఒక మచ్చు తునక మాత్రమే.. దీనికి పరిష్కారము యేమి తోచక పదివేల రూపాయలు పార్వతి చేతిలో పెట్టి హృదయభారముతో బయట పడ్డాడు పరందామయ్య. ❁❁❁

కవితా దర్పణం



# ఆగేదేలే..!


విజయదుర్గ
91360 09991




ఎందుకు నీకీ రాతలు పూతలు
ఏం పొడిచేస్తావనీ
ఏం సాధిస్తావనీ..
హాయిగా వంటింట్లో వండి వార్చి
కంచాల్లో సర్ది కళకళలాడకుండా..
అని నిష్ఠూరాలాడినప్పుడు
నిజంగానే భయపడ్డాను..
రాసే నా కలం ఆగిపోతుందేమోననీ..
పురివిప్పుకునే నా భావాలు
తెగిపోతాయేమోననీ..!

కాసేపాగిన నా కలం నాతో అంది
ఆగకు.. సాగిపో.. అక్షరాల ఫిరంగుల్ని
మోగిస్తూ పో.. బెదరొద్దు.. చెదరొద్దు.. అని..
ఎక్కడో మూలకున్న ఓ చిన్న సందేహం
పటాపంచలైంది..
కలం ఇచ్చిన ఆత్మవిశ్వాసంతో
అక్షరాల్ని పేర్చుకుంటూ పోతున్నాను..
నిప్పు రవ్వల్ని వెదజల్లుతున్నాను..
బడుగు శ్వాసలకు నేను ఊపిరవుతున్నాను

ఇక నా కలం ఆగదు..
నా రాతలూ ఆగవు..
బహుశా కలం ఆగిన్నాడు
నా ఊపిరాగుతుందేమో..!! ❁❁❁